VISABAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
వెలకు	రు. 5-40	రు. 6-00
3 వెలలకు	16-20	18-00
6 వెలలకు	32-40	35-00
సంవత్సరమునకు	64-80	70-00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు

పంపుటి 24 పంచిక 24 | విజయవాడ 29-4-74 సోమవారం | 4 పేజీలు 18 పైసలు

పోర్చుగల్ నూతన ప్రభుత్వానికి బ్రెజిల్ గుర్తింపు

బ్రసీలియా, ఏప్రిల్ 28

పోర్చుగల్ నూతన సైనిక ప్రభుత్వాన్ని బ్రెజిల్ నేడు గుర్తించింది.

దీనితో కొత్త ప్రభుత్వాన్ని ప్రప్రథమంగా గుర్తించిన దేశం బ్రెజిల్ అయింది.

"వివాహ మహోత్సవంలో విడాకుల ఉపన్యాసం యేమిటయ్యా?"

ఎనిమిది నియోజక వర్గాలలో ప్రశాంతంగా పోలింగ్ పూర్తి

ఉయ్యూరు నియోజక వర్గంలో ఉద్రిక్త పరిస్థితి

హైదరాబాదు ఏప్రిల్ 28

రాష్ట్రశాసనసభకు ఎనిమిది నియోజక వర్గాల నుండి జరిగిన ఉప ఎన్నికలలో పోలింగ్ నేడు పూర్తి అయింది

ఎనిమిది నియోజక వర్గాల నుండి ఇక్కడికి అందిన వార్తలనుబట్టి పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్టు తెలుస్తున్నది.

ఉయ్యూరు, జగ్గయ్యపేట నియోజక వర్గాలు మినహా, మిగతా నియోజకవర్గాలలో పోలింగ్ చాలా మందకొడిగా జరిగిందని తెలుస్తున్నది.

ఉయ్యూరు, జగ్గయ్యపేటలలో మాత్రం పోలింగు చురుకుగా జరిగింది. ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలముందు బారులు తీరి నిలుచున్నారు. జగ్గయ్యపేటలో 40.50 శాతం మధ్య పోలింగ్ జరిగింది. ఉయ్యూరులో 65 శాతం ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు.

శ్రీ కాకాని రామమోహన్‌రావు పోటీ చేస్తున్న ఉయ్యూరు నియోజక వర్గంలో మాత్రం కొంత ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఆయన ఇద్దరు ఇండిపెండెంటు అభ్యర్థులను ఎదుర్కొంటున్నారు.

ఎనిమిది నియోజకవర్గాలలో మొత్తం 892 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు.

ఉయ్యూరు నియోజకవర్గంలో ఉదయం 11.30 గంటలకే 50 శాతం ఓట్లు పోలయ్యాయని తెలుస్తున్నది. నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలోగల పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ చాలా చురుకుగా జరిగింది.

వ్యవసాయ కార్మికులు, మధ్యతరగతి ప్రజలు పందాదార్ ప్యాక్టరీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఓటింగులో పాల్గొన్నారు.

ఉయ్యూరులోని జిల్లాపరిషత్ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ చాలా ఆలస్యంగా జరిగింది.

ఉదయం 7.30 గంటలకే స్త్రీలు, పురుషులు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రం ముందు బారులుతీరి నిలుచున్నారు.

105 సంవత్సరాల మహిళచే ఓటింగ్

దినపత్రికలలో 105 సంవత్సరాల వయసుగల వృద్ధ మహిళ మెల్లగా నడవలేకపోయి తన ఓటు హక్కును వినియోగించుకొనటం విశేషం.

ఆకునూరులో 115 సంవత్సరాలుగల వృద్ధుని ఇద్దరు వ్యక్తులు పోలింగ్ కేంద్రానికి తీసుకొనివచ్చి ఓటు చేయించారు.

బ్రెజ్నెవ్‌కు సాదర సమాధానం

కైరో, ఏప్రిల్ 28

మాస్కోలో శిఖరాగ్ర వర్తక సోవియట్ నాయకులు బ్రెజ్నెవ్ పంపిన సందేశానికి ఈజిప్టు అధ్యక్షులు సాదర సమాధానం పంపారు.

అయితే సమాధానంవివరాలు తెలియాలేదు

అస్వాన్ డాం కొంగింపుకోవడానికి తక్షణ శిఖరాగ్రసభ అవసరమని 3 రోజుల క్రితం సాదత్ చెప్పారు. ఆ తర్వాత బ్రెజ్నెవ్ సందేశం వచ్చింది.

గదాఫీపై అరోపణకు సాక్ష్యాధారాలు

ఈజిప్టులో "ప్రజా విప్లవం" ప్రారంభించిందనీ లిబియా అధ్యక్షుడు గదాఫీ తనకు చెప్పినట్లు ఇటీవల కైరో సైనిక అకాడమీపై దాడి చేసి పట్టుబడినదళం నాయకుడు ఒప్పుకున్నారు.

ఈజిప్టు ప్రయోజనాలకు తాను వ్యతిరేకమని గదాఫీ గత జూన్‌లో తనకు చెప్పారని దళ నాయకుడు సిరియా వెళ్లిపోవినట్లు మిడిల్ ఈస్టు న్యూస్ ఏజన్సీ చెప్పింది.

"పాలస్తీనా లక్ష్యాన్ని తుడిచిపెట్టేందుకు సన్నాహాలు చేయబడుతున్నాయని గదాఫీ చెప్పారు. "అరబ్ ప్రాంతాన్ని తమ మధ్య విభజించుకునేందుకు విన్స్, బ్రెజ్నెవ్‌లు ఒప్పందం చేసుకున్నారు" అనికూడా ఆయన సిరియాకు చెప్పారు. "రహస్యపు ఆ సన్నాహాలు అంగీకరించింది. రష్యా, అమెరికా ఎప్పుడయితే మేరకు పాలస్తీనా సమస్య పరిష్కరించడానికి దానికి అభ్యంతరం లేదు" అని గదాఫీ అన్నారని సిరియా తెలిపాడు.

ఈ వదంతుల్ని ఖండించి ప్రజా విప్లవంద్వారా కమాండో దాడులను తీవ్రతరం చేయాలని గదాఫీ ఉద్బోధించాడు. ఈ చర్యలు సాగించడంలో విజయం కోసమని తొందరపాటు తగదని తాను సమాధానమిచ్చినట్లు సిరియా కథనం.

తాల్చర్ ఎరువుల ఫ్యాక్టరీలో 76 నాటికి ఉత్పత్తి ప్రారంభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

ఒరిస్సాలోని తాల్చర్‌వద్ద బొగ్గు ప్రాంతపరిధిపై నిర్మింపనున్న ఎరువుల కర్మాగారం 1976 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తుంది.

సంవత్సరానికి 2 లక్షల 28 వేల టన్నుల అమోనియా, యూరియాను ఉత్పత్తి చేయటానికి ఈ కర్మాగారానికి 10 లక్షల టన్నుల బొగ్గు అవసరమౌతుంది.

ఆంధ్రప్రదేశ్‌లోని రామగుండంవద్ద నిర్మింపనున్న రెండవ కర్మాగారం 1977 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తుంది. మధ్య ప్రదేశ్‌లో నిర్మించే మూడవ కర్మాగారం 1978 79 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తుంది.

భారత ఎరువుల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ యస్. కె. ముఖర్జీ నేడిక్కడ విలేకరులకు పై విషయాన్ని తెలియజేశారు.

లెనిన్‌గ్రాడ్ వద్ద విమానప్రమాదంలో 100 మంది మృతి

మాస్కో, ఏప్రిల్ 27

లెనిన్‌గ్రాడ్ విమానాశ్రయంనుండి గత రాత్రి సోవియట్ విమానం బయల్దేరిన రెండు నిమిషాలకే కూలిపోవడంతో 100 మంది మరణించి ఉంటారని మాస్కో వచ్చిన వార్తాపత్రికల ప్రయాణీకులు చెప్పారు.

రన్‌వేకు మూడు కిలోమీటర్ల దూరాన ఇల్యూషిన్-18 విమాన భాగాలు పొలంలో దగ్ధమవుతూ కనిపించాయి. అందులోనున్నవారు ప్రవాహంలాగా వెడుతున్నట్లు ప్రయాణికులు చెప్పారు.

కర్నాటక మంత్రి కారుపై రాళ్ళు

బంగుళూరు, ఏప్రిల్ 27

ఇక్కడకు సమీపంలో నున్న కల్లడ వద్ద కర్నాటక రవాణాశాఖ స్టేట్‌మంత్రి, పి. పి. సి. అధ్యక్షులు అయిన శ్రీ కె. రంగనాథ్‌కాడుపై జనసంఘ్‌కు చెందిన వారు టిల్లు రాళ్ళు విసిరారు.

విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత: 107.0 ఫారన్‌హీట్ డిగ్రీలు.

రు.65వేలవిలువగల దొంగ వస్తువులు పట్టివేత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

అక్రమంగా రవాణా చేయబడుతున్నవి. 65 వేలవిలువగలటెలివిజన్ పెట్లు బ్రూచ్చు పట్టు, కాపిడ్లను గత రాత్రి న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో కస్టమ్స్ శాఖ అధికారులు పట్టివేశారు.

వేరువేరుగా జరిపిన నాలుగు దాడులలో వీటిని పట్టివేసినట్లు ఢిల్లీ కస్టమ్స్ శాఖ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ యస్. కె. సింగల్ చెప్పారు.

బొంబాయినుంచి న్యూఢిల్లీలోని తన్నుడు పేర్లకు ఈ వస్తువుల చేరవేయ వుద్దేశించ బడినట్లు ఆయన చెప్పారు.

శ్రీ మెహతా మృతి

అమెరికాలో మాజీ రాయబారి

బొంబాయి ఏప్రిల్ 28

అమెరికాలో భారత మాజీ రాయబారి శ్రీ జి. యస్. మెహతా నేడిక్కడ మరణించారు.

గత రెండు నెలలుగా అస్వస్థతతోవున్న శ్రీ మెహతా గుండెపోటుతో యీ రోజు ఉదయం మరణించారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు వున్నారు.

ఫ్రాన్స్‌లో మిట్టరాండ్ గిస్కార్డ్‌ల మధ్య గట్టి పోటీ

పారిస్, ఏప్రిల్ 27

ఫ్రెంచి అధ్యక్ష పదవికి జరగనున్న ఎన్నికలలో ప్రజల మొగ్గు ప్రధానంగా దాదాపు వెళ్లం ఏకైక అభ్యర్థి ఫ్రాంకోయిస్ మిట్టరాండ్, మితవాది అభ్యర్థి వాలెరీ గిస్కార్డ్ డిఎస్టాంగ్ పై వున్నదని నానాటికీ స్పష్టమవుతుంది.

ఫ్రాన్సాయిస్, పి పాయింట్ పత్రికలు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో మిట్టరాండ్‌కే మొగ్గు ఉన్నట్లు విన్న ప్రకటించాయి.

ఇదా వ్యాపార వర్గాలతో సన్నిహిత సంబంధాలున్న గిస్కార్డుకు 31 శాతం ఓట్లు వచ్చాయి. గాలిసుం అధికార అభ్యర్థి జాక్ చిరాక్‌కు 18 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. అంటే గత వారం ప్రజాభిప్రాయ సేకరణ కంటే గిస్కార్డుకు 5 శాతం ఓట్లు పెరగగా జాక్ చిరాక్‌కు 5 శాతం ఓట్లు తగ్గిపోయాయి.

మొదటి దశ "ఎలిమినేషన్ ఓట్" మే 5న జరుగుతుంది. ఈ ఓటింగ్‌లో అగ్రస్థానంలో ఉన్న ఇద్దరు అభ్యర్థులమధ్య మే 19 న "రన్ ఆఫ్ పోల్" జరుగుతుంది.

మొదటిదశ ఓటింగ్‌లో మొత్తం 3 కోట్ల ఓట్లలోని 50 శాతం ఓట్లువచ్చిన అభ్యర్థి వెంటనే అధ్యక్షుడవుతాడు. కాని అలా జరగడం అసాధ్యంగా కనిపిస్తోంది.

చర్చలు విఫలమైతే సమ్మె అనివార్యం

రైల్వే పోరాట సమన్వయకమిటీ కన్వీనర్ ప్రకటన

బొంబాయి, ఏప్రిల్ 28

రైల్వే ఉద్యోగులకూ సంస్థాగతంగా వస్తున్న రైల్వే శాఖ ఆమోదిస్తున్న డోండీ ఎత్తుగడలే విఫలమయితే మే 8వ తేదీ ఉదయం 6 గంటల నుండి రైల్వేలలో సమ్మె అనివార్యమవుతుందని జాతీయ సమన్వయ కమిటీ కన్వీనర్ శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నేడిక్కడ చెప్పాడు.

అయితే తుది గడువు యింకా రెండు రోజులుంది. కాబట్టి ఈలోగా సమ్మె విరమించవలసిందనే ఆశాభావాన్ని శ్రీ ఫెర్నాండెజ్ వ్యక్తం చేశారు.

రైల్వే ఉద్యోగుల కోర్కెలపై తర్జనభర్జనలు పరిష్కరించడంలో కాలాలని చేస్తున్న జాప్యం దృష్ట్యా రైల్వే మంత్రిత్వ శాఖ ఉద్దేశాలను ప్రశ్నించవలసి వస్తున్నదన్నారు.

కోర్కెలపై అంగీకారం కుదరని పక్షంలో సమ్మె తేదీని పొడిగించడం జరగదన్నారు.

రైల్వే మంత్రిత్వ శాఖతో ప్రస్తుతం తర్జనభర్జనలు కొనసాగుతున్నప్పటికీ యితర ప్రభుత్వరంగసంస్థ కార్మికులతో సమాంతరంగా వేతనం, పెరిగిన ధరలకు అనుకూలంగా పూర్తి పరిహారం, కనీస బోనస్, క్యాజువల్ కార్మికులకిక్యాజువల్ రెగులేషన్‌లపై యింకా తర్జనభర్జనలు ప్రారంభం కాలేదన్నారు.

రేపు జరిగే సమావేశంలో రైల్వే మంత్రిత్వశాఖ ఈ డిమాండ్లపై తన వైఖరిని తెలియచేయకపోతే ఆ శాఖ దాన్ని వ్యక్తంచేశారు.

రైల్వే బోర్డు ఆందోళనను అణచివేసేందుకు అనేకకోట్ల రూపాయలను విడుదల చేసిందని, ఆదివారం రేడియో, టెలివిజన్‌లు సమ్మెకు వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నాయని శ్రీ ఫెర్నాండెజ్ విమర్శించాడు.

ఇతర ట్రేడ్ యూనియన్లతో కలసి సమ్మె నిర్వహణకు మొత్తం 7 వేల రైల్వే స్టేషన్లలో ప్రజా కమిటీలను ఏర్పాటు చేయాలని సమన్వయ కమిటీ నిర్ణయించిందన్నారు.

అధికార సంఘీభావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

రైల్వే ఉద్యోగుల కోర్కెలపట్ల తోడ్పాటును ప్రకటిస్తూ ఒకవేళ సమ్మె జరిగే పక్షంలో సమ్మె విచ్ఛిన్నమయ్యేలా పని చేయాలని రైల్వే అధికారులు నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది.

రైల్వే ఆపరేటర్ల, జనరల్ అసోసియేషన్ల సమాఖ్య విన్నవించిన మూడు గంటలపాటు చర్చించి రైల్వేకార్మికులకోర్కెలకు తోడ్పాటును ప్రకటించింది.

రైల్వే మంత్రిత్వశాఖపై మధులిమాయే విమర్శ

ఖండేషర్, ఏప్రిల్ 28

రైల్వే ఉద్యోగుల నాయకులతో చర్చలను ప్రారంభించేందుకు రైల్వే మంత్రిత్వశాఖ చొరవ తీసుకోవటం లేదని సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ మధులిమాయే నేడిక్కడ విమర్శించారు.

రైల్వే సమ్మె అనివార్యమయితే దాంతో ఆర్థికవ్యవస్థపై దాని ప్రభావం తీవ్రంగా వుంటుందని ఆయన హెచ్చరించారు.

సమ్మెను అనివార్యం చేసే అనేక తర్కములు కేంద్రం ఇప్పటికే పూనుకున్నదని ఆయనన్నారు.

అవసరమైతే రైల్వే ఉద్యోగుల నాయకులతో చర్చలు జరిపేందుకు ప్రధాని శ్రీమతి గాంధీ వెనుకాడబోవని ఆయనన్నారు.

దేశంలో కాపవసభ రద్దును పక్షపాతంగా కృషి చేయవలసిందిగా దేశంలోని కమ్యూనిస్టేతర ప్రతిపక్ష పార్టీలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను దూరమైపోయిందని, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం స్తంభించి పోయిందని ఆయనన్నారు.

శ్రీమతి గాంధీ టెహ్రాన్ ఆగమనం

టెహరాన్, ఏప్రిల్ 28

ఇరాన్‌లో నాలుగు రోజులపాటు పర్యటించేందుకు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడకు వచ్చిన సందర్భంగా అమెకు ఘనస్వాగతం లభించింది

విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌తో పాటు ఉన్నతాధికారుల ప్రతినిధివర్గం శ్రీమతి గాంధీవెంట వచ్చింది.

టెహరాన్‌లోని మెహ్రాబాద్ విమానాశ్రయం వద్ద ప్రధానమంత్రికి ఇరాన్ ప్రధానమంత్రి అమీర్ అబ్బాస్ హోవేదా హార్దిక స్వాగతం చెప్పారు.

విమానాశ్రయంలో గౌరవ సైనిక వందనాన్ని స్వీకరించిన తర్వాత శ్రీమతి గాంధీ నేరుగా అందంగా రెండు దేశాల జాతీయ జండాలు అలంకరించిన రోల్స్ రాయిస్ ప్రయాణంచేసి గెస్ట్‌హౌస్‌కు చేరుకున్నారు.

గత 15 సంవత్సరాలలో భారత్ ప్రధాన మంత్రి ఇరాన్‌లో పర్యటించటం యిదే ప్రథమం కాగా ఈ పర్యటన రెండు దేశాల మధ్య సహకారం అభివృద్ధికి గాక ప్రాంతీయ సహకారం అవకాశాలు చర్చించేందుకు దోహదం చేస్తుందని అభిజ్ఞ వర్గాలు అంటున్నాయి.

శ్రీమతిగాంధీ యిక్కడవుండే కాలంలో ఇరాన్ ప్రధాన మంత్రితోను, రాజుతోను, విదేశాంగ, ఆర్థిక శాఖ మంత్రులతోను చర్చలు జరుపుతారు.

చర్చలు ప్రధానంగా భారత్-పాకిస్తాన్ సంబంధాలో శాంతి పరిణామాలు, మూడు పరగణాలు మొదలయిన అంశాలపై కేంద్రీకృతమవుతాయి

భారత్-పాకిస్తాన్ సంబంధాలు మెరుగైన దృష్ట్యా భారత్ - ఇరాన్ మధ్య రోడ్డు మార్గాలను తిరిగి తెరిచే విషయాన్ని కూడా చర్చించే అవకాశం వున్నది.

ఇరాన్ పురాతన రాజధాని ఇస్పాహన్‌లో శ్రీమతి గాంధీఉక్కడ వుండే కాలంలో నగరాన్ని సందర్శిస్తారు.

తాలివార్తలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

"రానున్న రైల్వేసమ్మె, అలాగే దేశమంతటా ఉన్న హింసాపూరిత వాతావరణం దృష్ట్యా బలమైన గుండెతో బయల్దేరుతున్నావా" అని ఇరాన్ పర్యటనకు బయల్దేరే ముందు ప్రధాని శ్రీమతి గాంధీ నేడిక్కడ అన్నారు.

"భారత ప్రజలసమైక్యంగా ఉన్నారనీ స్వతంత్రస్వాతంత్ర్యం, మన పురాతన విలువైన శాంతి, సౌభ్రాతృత్వంపై దృఢమైన విశ్వాసం కలిగివున్నారని నాకు తెలుసు, అని చెప్పారు.

మేము సమస్యలను పరిష్కరించగలం. ప్రజలు ఇబ్బందులవల్ల మాకు సానుభూతి ఉంది. కాని ప్రజలు యిబ్బందులను పెంచే విధంగా ఎవ్వరూ ప్రవర్తించకూడదు. మార్గాంతరంకోసం ఇప్పుడు ఆలోచించాలి. ఇలాంటి సంక్షోభం సృష్టించడానికి ఇలాంటి పరిష్కారం అనాధ్యం" అన్నారు.

చేసేదేముంది?!

రైల్వే సమ్మె గురించి ఏమనుకుంటున్నారు? సంస్థాగతమైన పరిష్కారం సాధ్యమేనా? అని విలేకరులు ప్రశ్నించగా "నేను చేసేదేముంది? చర్చలు జరుగుతున్నాయి కదా!" అన్నారు.

అమె వెంట ఇరాన్‌వెళ్లిన ఉన్నతాధికార ప్రతినిధివర్గంలో విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, విదేశాంగ కార్యదర్శి శ్రీ కేవలీసింగ్, ప్రధానమంత్రి కార్యదర్శి శ్రీ పి. యన్. ధార్, ఆర్థిక విభాగం అడిషనల్ సెక్రటరీ శ్రీ టి. కె. నయ్యర్ ఉన్నారు.

ఉపరాష్ట్రపతి శ్రీ పనక్, మంత్రివర్గ సభ్యులు, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బరువా వారికి వీడ్కోలిచ్చారు.

ఇరాన్ చిలకపాత

"మారిన అంతర్జాతీయ రాజకీయ పరిస్థితిలో ఇరాన్ అతి ముఖ్య పాత్ర నిర్వహిస్తోందన్నారు.

రెండువేలకు సంబంధాల స్థితి గురించి ప్రశ్నించగా "స్నేహం ఉంటే దాన్ని పెంచడం కర్తవ్యం వుంటే దాన్ని తగ్గించడం - ఇదే సర్వదా మన విదేశాంగ విధానం" అన్నారు

ఇలాంటి సర్వదేశాలల్లో ప్రత్యేకమైన ఎజెండా ఏదీ ఉండబోదన్నారు.

మాస్‌సింగ్ వాట్సబృందం

శ్రీమతి గాంధీతోపాటు ఎయిర్ ఇండియా జెట్ లైనర్ "మకలూ"లో సోనాల్‌మాన్ సింగ్‌కు చెందిన ప్రఖ్యాత సాంప్రదాయక వాట్సబృందం ఇరాన్ వెళుతోంది.

ఇరాన్ రాజు షాతో రెండుసార్లు, ప్రధాని అమ్జద్ హవేదాతో రెండు పార్లు శ్రీమతి గాంధీ చర్చిస్తారు.

ఇజ్రాయిల్ విమానం కూల్చివేత

డమాస్కస్, ఏప్రిల్ 28

హెర్మన్ పర్వతంపై సిరియా దళాలపై దాడిచేసేందుకు వచ్చిన రెండు ఇజ్రాయిల్ విమానాలలో ఒక దానిని కూల్చివేయడం జరిగిందని సిరియా సైనికదళాల ప్రకటించింది.

సిరియా విమాన విధ్వంసక శతఘ్నుల దెబ్బతిన్న యీ ఇజ్రాయిల్ విమానం ఇజ్రాయిల్ ఆక్రమిత ప్రాంతంలో కూలిపోయింది.

సిరియా స్థావరాలపై మరోసారి దాడి చేసేందుకు రెండు ఇజ్రాయిల్ విమానాలు ప్రయత్నించి, ఎత్తునుండి క్రిందకు వేగాయి, అయితే సిరియాకు ఎటువంటినష్టం కలగలేదు

హెర్మన్ పర్వతంపద్ద నిన్న రాత్రి, యోర్డాన్ వాగులకూడా రెండు సైన్యాల మధ్య పోరాటం జరిగింది. 64 కిలోమీటర్ల పొడవునా వుండే గోలాన్ హైట్స్ రంగంలో కూడ కాల్పులు జరిగాయి.

కనముల చెర్వునుండి కూలిదండు యాత్ర

నిమకొండ, ఏప్రిల్ 28

తెనాలి వ్యవసాయ కార్మిక మహాసభకు కనములచెర్వు గ్రామంనుండి బయలు దేరిన కూలిదండు యాత్ర మహాసభ ప్రాంతాన్ని తమ గ్రామాలో వివరిస్తూ తిన్న ఇక్కడకు చేరుకున్నది.

కూలిదండు యాత్రలో పాల్గొంటున్న వారికి పట్టణ కమ్యూనిస్టు సమితి తరపున స్వాగతంచెప్పి, భోజన తదితర ఏర్పాట్లను చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలో బహిరంగసభ ఏర్పాటు చేశారు.

కూలిదండుకు కాలూ కాలూ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ శివప్రసాద్, యూత్ కన్వీనర్ రహీం, ముస్కాళ్ళ పార్టీ కార్యదర్శి శ్రీ అప్పయ్య, కనములచెర్వు పార్టీ కార్యదర్శి శ్రీహనన్, వీరగడ్డ ఇజ్రాయిల్, కుంచిక రామయ్యలు నాయకత్వం వహిస్తున్నారు.

యాత్రలో 60 సంవత్సరాల వృద్ధులు ఉన్నారు, 12 సంవత్సరాల బాలలు ఉన్నారు, వ్యవసాయ కార్మిక కుటుంబానికి చెందిన పట్టు శ్రద్ధను పాల్గొంటున్నారు. కూలిదండు యాత్ర విశేషంగా ప్రజలను ఆకర్షిస్తున్నది

బొగ్గును ద్రవరూపంలో ఇంధనంగామార్చే కేంద్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

దీహోర్‌లోని ధన్‌బాద్‌లో సెంట్రల్ ఫ్యూయల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌వద్ద బొగ్గును ద్రవరూపమైన ఇంధనంగామార్చే నూతన పైలట్ కేంద్రాన్ని నెలకొల్పేందుకు కేంద్రం తన అమోదాన్ని తెలిపింది.

ఈ కేంద్రం గంటకు 18 కిలోల బొగ్గును ద్రవరూపమైన ఇంధనంగా మారుస్తుంది.

నేషనల్ రీసెర్చి డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంయుక్తంగా ఈ కేంద్రాన్ని నెలకొల్పుతున్నాయి ఈ రెండు సంస్థలు వెరో రు. 3 లక్షలు ఈ కేంద్రానికి సహాయంగా ఇస్తున్నాయి.

ఈ కేంద్రానికవసరమైన 30 లక్షల రూపాయలను జాతీయ పారిశ్రామికవిజ్ఞాన సంస్థ ఇస్తుంది.

బొగ్గును ఆయిల్‌గా మార్చే మరో కేంద్రాన్ని నెలకొల్పాలని కార్మికశాఖ సాంకేతిక విషయాల జాతీయ కమిటీ తీర్మానించింది. ఇందుకుకూడా కేంద్రం తన అమోదాన్ని తెలపనున్నట్లు భావించబడుతుంది.

గుత్త నిరోధక కమిషన్‌ను ఖాతరు చేయని స్థితి

పారిశ్రామిక శాఖ, కమిషన్‌ల మధ్య తీవ్ర విభేదాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

గుత్తవిరోధక చట్టం పరిధిలోకొచ్చే పెద్ద కంపెనీలకు లైసెన్సు లిచ్చే విషయం మందుగా కమిషన్‌కు సమర్పించకుండా ప్రభుత్వం ఇటీవల నేరుగా లైసెన్సులిచ్చింది. కమిషన్ అధ్యక్షుడు శ్రీ జె.యస్. జైన్ ఈ చర్యకు తీవ్ర ఆశ్చర్యం వెలిబుచ్చారని తెలుస్తోంది.

ఈ విషయమై న్యాయశాఖ, కంపెనీ వ్యవహారాల మంత్రి శ్రీ గోఖలేకు తీవ్రమైన పదజాలంతో ఆయన ఒక లేఖ రాశారు. అయితే అందులోని అరోపణలు ప్రధానంగా పారిశ్రామికాభివృద్ధి శాఖపై కేంద్రీకరించబడ్డాయి.

పార్లమెంటు చట్టంకింద ఏర్పరచిన ఈ కమిషన్‌ను ప్రభుత్వం ఎలాగూ లాభపడచేయడంలేదనీ, కమిషన్‌కు ప్రస్తుతం ఎటువంటి అధికారాలు లేకుండా పోయిందనీ ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలుస్తోంది.

గుత్తవిరోధకచట్టం వాస్తవంగా శక్తివంతంగా ఉండేందుకు అధ్యక్షుడు జైన్ కొన్ని సవరణలు సూచించారట.

కమిషన్‌ను ప్రభుత్వం పూర్తిగా లెక్కచేయకపోవడంవల్లనే జైన్ ఆగ్రహావేశాలయ్యాయి. నిజానికి కమిషన్‌కు చాలాకాలంగా అధ్యక్షుడు లేరు. మంత్రి మధ్యస్థంగా రాజీనామావల్ల వచ్చిన ఖాళీని ప్రభుత్వం ఇప్పటికీ భర్తీ చేయలేదు.

ఐదా గుత్త సంస్థల కార్యకలాపాలన్నిటిపై సమగ్రంగా మరింత శక్తివంతంగా దర్యాప్తు జరిపించుకు ప్రత్యేక అధికారాలు కావాలని కమిషన్ కోరుతోంది. ఇందుకు గుత్త విరోధక చట్టంలో తక్షణ మార్పులు చేయాలని రెండేళ్ళనుండీ కమిషన్ డిమాండ్ చేస్తూనే వుంది. ఇంతకీ చిత్రమైన దేమంటే ప్రభుత్వం ఎలాంటి సవరణ బిల్లునూ తీసుకరాలేదు. గుత్త విరోధక చట్టాన్ని సవరిస్తామని పార్లమెంటులో ప్రతి సారీ ప్రభుత్వం ప్రకటిస్తూనే వుంది.

కమిషన్ సూచనలన్నింటిని పారిశ్రామిక కార్యకర్తలు వక్రీకరిస్తారని తెలుస్తోంది. గుత్త సంస్థలపట్ల అవరణాత్మక వైఖరి అవసరమని కమిషన్‌కు ఎన్నడు చెప్పాలి వుంది.

హిందుస్తాన్ లివర్ విస్తరణకు ఈ మంత్రిత్వశాఖ ఈ పర్యటనే సుముఖత చూపడం అమెరికన్ జనరల్ మోటార్స్‌కూ, బిర్లాకు చెందిన హిందుస్తాన్ మోటార్స్‌కూ లంకె వేసేందుకు నిర్ణయపడడం - అయితే చూస్తే గుత్త విరోధక కమిషన్ పనిపట్ల ఈ శాఖ లోటు స్పష్టంగా తెలుస్తుంది.

అయితే కమిషన్‌కు మరిన్ని అధికారాలివ్వేందుకు కంపెనీ వ్యవహారాల శాఖ అనుకూలంగా ఉంది అందువల్ల జైన్ లేఖ పెద్ద వివాదాన్ని సృష్టించదమన్న, త్వరలో మంత్రివర్గంలో కూడా ఈ సమస్య రావచ్చునని భావిస్తున్నారు. (సి. ఎస్. ఎస్)

రాకెట్ల సాంకేతిక పరిజ్ఞానంలో భారత్ ప్రగతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

రాకెట్లను సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానంలో భారతదేశం గణనీయమైన అభివృద్ధిని సాధించింది. ప్రస్తుతం దేశం అనేక రాకెట్లను ఒక వ్యాయోగ ప్రయోగించగల స్థితిలో వుంది.

1973-74 కు సంబంధించిన వార్షిక నివేదికలో అంతరిక్ష పరిశోధనాశాల పై విషయాన్ని పేర్కొన్నది.

రాకెట్లను సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానంలో దేశం సాధించిన ప్రగతికి సైనిక అవసరాల దృష్ట్యా ఎంతో ప్రాధాన్యత వుంది.

ఒకేసారి అనేక రాకెట్ల ప్రయోగం ఇప్పటికే జరుగుతున్నట్లు నివేదిక పేర్కొన్నది.

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలోగల రాకెట్ ప్రయోగ కేంద్రంలో ప్రయోగ వేదికను 10 టన్నుల శక్తికలిగిన ఇంధనం రాకెట్లను ప్రయోగించడానికివీలుగా అభివృద్ధి చేస్తున్నారు. కేరళలోని విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష పరిశోధన కేంద్రంలో రాకెట్ల సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించి అనేక ఆధునిక ప్రాజెక్టులను చేపట్టాల్సి వుంది.

అత్యవసర సరుకులను ప్రభుత్వమే పంచాలి

థారియా కమిటీ సిఫార్సులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

ప్రజలు నిత్యం వాడుకునే 10 రకాల సరుకులను ప్రభుత్వ ఎంపిడీవ్యవస్థ క్రిందికి తీసుకురావలసిందిగా అత్యవసర సరుకులపై నియంత్రణకుడిన థారియా కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

ముఖ్యమైన కాయగూరలు, పప్పులు దినుసులు, బియ్యం, గోధుమ, పాలపొడి, కిరోసిన్ నూనె, వంటనూనెలు, సబ్బులు, సోడా వగైరాలు, పాతకాలపు కిరోసిన్ పుస్తకాలను ప్రభుత్వ పంపిణీ వ్యవస్థక్రిందికి తీసుకురావలసిందిగా సిఫార్సు చేసింది.

పాలస్యుని భవిష్యత్తు, అభివృద్ధి కార్యక్రమాలను మార్కెటింగ్ శాఖ యిప్పటి యిప్పటికే విడిచిపెట్టరాదని, సరసమైన రేట్లకు అత్యవసర సరుకులు పంపిణీ తెచ్చేయబడిన వ్యూహానికి అనుగుణంగా ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను రూపొందించవలసిందిగా కమిటీ సిఫార్సు చేసింది.

గత సంవత్సరం మార్చిలో ప్రణాళికా సంఘంచే నియమించబడిన థారియా కమిటీ నివేదికను ప్రభుత్వం ఉన్నతస్థాయిలో పరిశీలిస్తోంది.

అత్యవసర సరుకుల జాబితాలో బెల్లం, ఖండసారి పత్తి, గుడ్లు, చేపలు, సాధారణంగా వాడుకునే వోషధులు, మందులు, సైకిళ్ళు సైకిళ్ళ విడిభాగాలు, అగ్గిపెట్టెలు, రైతుదాటిలు హరికేన్ లాంతర్లను కూడా ప్రజలు వినియోగించే సరుకుల జాబితాలో చేర్చింది.

అయితే పై సరుకులను ప్రభుత్వ ఎంపిడీ వ్యవస్థ క్రిందికి తీసుకునేవరకు తేదీని తెలుపుతూ, సరసమైన రేట్లకు పై సరుకులు లభించేట్లు చూడ్డానికి కొన్ని యితర మార్గాలు సూచించింది.

రాష్ట్రప

విశాలాంధ్ర

1974 ఏప్రిల్ 29 సోమవారం

పోర్చుగల్ పరిణామాలు

క్రమబద్ధుగట్టిన సామ్రాజ్యవాది, ఫాసిస్టు నియంత సాలాజార్ వలన విధానాన్ని కొనసాగిస్తున్న సిబ్బందో ప్రభుత్వాన్ని యువ సైనికాధికారుల కూలద్రోశారు. ఆఫ్రికాలోని అంగోలా, మొజాంబిక్, గినిలలో సాగుతున్న విముక్తి పోరాటాలను రక్షించు చేరులలో ముంచింది సెబ్బందో ప్రభుత్వం. రొడేషియా, దక్షిణాఫ్రికా శ్వేత జాత్యహంకార ప్రభుత్వాలకు బాసటగా నిలబడింది. స్వదేశంలో ప్రజాతంత్ర హక్కులను ఎన్నడో కాలరాసింది. స్వేచ్ఛా వాయువులు స్తంభించిపోయాయి. ఫాసిజం విలయతాండవం చేస్తున్నది.

మూడు రోజుల క్రితం లిస్బన్‌లో జరిగిన సైనిక తిరుగుబాటు అనేక సంఘటనలు, పరిణామాల పర్యవసానమయినా, ఇంత త్వరితరూపం తీసుకోవటానికి ఫిబ్రవరిలో సంభవించిన ఒక రాజకీయ ఘటన కల్పించిన సందర్భం ప్రధాన కారణంగా పేర్కొనవచ్చు. గినియా స్వాతంత్ర్య యోధులను, అమాయకులను సైతం నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపిన 63 సంవత్సరాల జనరల్ స్పినోలా వ్రాసిన "పోర్చుగల్ అండ్ ది ఫ్యూచర్" అనే గ్రంథం ఫిబ్రవరిలో విడుదలయింది. పోర్చుగల్ ఆఫ్రికా విధానం ప్రతిష్టంభనలో పడిపోందున, తక్షణం ఒక రాజకీయ పరిష్కారం జరగాలని ఆయన వాదించాడు. దాని అర్థం ఆయన జాతీయ విముక్తి ప్రదాత అని భావించరాదు. "ఫెడరల్ పోర్చుగీసు రిపబ్లిక్"లో భాగంగా వలస విధానం కొనసాగించాలని దానికి గాను వలస దేశాలతో రాజకీయ పరిష్కారం చేసుకొని వాటిని ఫెడరల్ భాగాలుగా లిస్బన్ నుండి పరిపాలన కొనసాగించాలని స్పినోలా వివరించాడు. వాత వలస విధానానికి స్వస్తి చెప్పాలని, ఆఫ్రికా అడవులలో తరిగాంతం గడపలేమని పోర్చుగల్ యువ సైనికాధికారులు, సైనికులు కొంత కాలంగా తీవ్ర అసంతృప్తితో ఆవేదన చెందుతున్నారు. స్పినోలా వాదనలతో వారు ఏకీభవించటమే కాకుండా తమ వేతనాలు పెంచాలనే, ఆర్థిక వినాదాలను సైతం ఇచ్చారు. సైన్యంలో ఉన్న "కరుడు గట్టిన మితవాద" వర్గానికి ఇదిపూర్తిగా విరుద్ధం. పర్యవసానంగా సైన్యంలో గండిపడింది.

అధికారం కైవసం చేసుకున్న స్పినోలా ఇప్పటికే కొంత మంది రాజకీయ ఖైదీలను విడుదల చేసినట్లు సమాచారం వస్తున్నది. త్వరలో తాత్కాలిక పౌర ప్రభుత్వ ఏర్పాటుకు, శేష వలస అసెంబ్లీ ఎన్నికలకు పూనుకొనగలమని ప్రకటన చేశారు. రాజకీయ పార్టీలపై నిషేధాన్ని తొలగించటం, పత్రికా స్వాతంత్ర్యాన్ని పునరుద్ధరించటం జరుగుతుందని హామీ ఇస్తున్నాడు. తమ వాగ్దానాలను స్పినోలా ఏ మేరకు నిలబెట్టుకొనగలడో ఆచరణలో చూడాలి, పోర్చుగల్ ప్రజాభిప్రాయాల కనుగుణంగా వలసల భవిష్యత్తు నిర్ణయం జరుగగలదని అస్పష్టంగా ప్రకటించినా, సైన్యంలో వచ్చిన విభజన, అందునా ప్రజాస్వామ్యం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల వినాదంతో అధికారంలోకి వచ్చిన సైన్యం, వారిపట్ల ప్రజలలో వ్యక్తమవుతున్న సానుభూతి, మద్దతు పోర్చుగల్ రాజకీయాలలో, సైన్యంలో చోటుచేసుకున్న అభివృద్ధికర పరిణామాలుగానే భావించాలి.

ఫర్నెస్ ఆయిల్ కోత హెచ్చింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

అనేక పరిశ్రమలకు పరవరాచేసేవర్నెస్ ఆయిల్ కోటను 20 శాతానికి పెంచటం జరుగుతుంది.

మూసివేతకు కర్మాగారాల్లో ఉత్పత్తి తగ్గటం కీలకమైన అవసరాలలో అని ఇందుకు కారణమని ప్రభుత్వ వర్గాలలో పేర్కొన్నారు.

మే నుండి 20 శాతం కోత విధిస్తుంది.

అయితే 33 అత్యవసర పరిశ్రమలకు ప్రస్తుతం వున్న 10 శాతం కోతకానే వర్తవా చేస్తారు.

పెట్రోలియం, రసాయనాల మంత్రిత్వశాఖ ప్రతినిధి ప్రభుత్వ నిర్ణయాలను వివరిస్తూ వివిధ వినియోగదార్లకు వర్నెస్ ఆయిల్ సరఫరాలను ప్రతినెల సమీక్షించటం జరుగుతుందన్నారు.

ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్థాయి సమితి సిఫార్సుల ఆధారంగా వర్నెస్ ఆయిల్ సరఫరాను కొద్దిగను చూపించే కార్యక్రమాన్ని ఆయిల్ కంపెనీలు పూర్తి చేశాయి.

కొత్తగూడెంవద్ద స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

ఆంధ్రప్రదేశ్‌లోని కొత్తగూడెంవద్ద బంగారు అభివృద్ధి కార్యక్రమం పరిధిలో స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ నెలకొల్పుటకు ఇలాంటి కర్మాగారాన్ని ఏర్పాటు చేయటం ఇదే ప్రథమం.

బంగారు అభివృద్ధి కార్యక్రమం క్రింద 1[illegible] అవసరాలు పరిపూర్ణం అవుతుంది. ఈ మొత్తంలో 8[illegible] శాతాన్ని అత్యంత సమర్థవంతమైన పరికరాలు దిగుమతి చేసుకుని వినియోగిస్తారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భద్రాచలం, యాకర పొత్కార్యాల రూపంలో రు 1.[illegible] కోట్లు పెట్టుబడిపెడుతుంది.

ఇందులో పరిశ్రమలో కీలకమైన ఉక్కుదిండు పైన పరిశోధన జరిగాయి

సామరస్యంతోనే విదేశీ సాయం తప్పదు

—జిసింగర్

వాషింగ్టన్, ఏప్రిల్ 27

పోవిడ్, వెనెజుయెలా సామరస్యం ఉన్నప్పటికీ "విదేశీ సాయం మృతం అతి కీలకమైన అవసరాలలో" అని విదేశాంగమంత్రి జిసింగర్ అన్నారు.

5.18 బిలియన్ డాలర్ల విదేశీసాయానికి విస్తృత పథకాన్ని బలపరుస్తూ విస్తృత ఇక్కడ వ్యతిరేక గోపిలో ఆయన ప్రసంగించారు.

ఏడో మంది చేయాలనే ఉద్దేశంతో విదేశీ సాయం చేయరాదంటే అని అమెరికా జాతీయ ప్రయోజనాలలో అతి ముఖ్యభాగమని స్పష్టం చేశారు.

వెస్టిమాలియాలో కాంతి పక్షపు పక్షంలో వెస్టిమా యూనిట్ దేశాలు రాజకీయ స్వతంత్ర విద్యార్థులన్న ఎస్టిమ్ కర్మాన్ లోన్సలర్ (బాంబ్ ప్రతిపాదనపై విస్తృత్ (బాంబ్ మధ్య వస్తువిహిత సంప్రతింపులు సాగుతున్నాయని తెలిపారు.

788 మంది పాక్ యుద్ధ ఖైదీల తరలింపు

అంబాలా, ఏప్రిల్ 27

భారతదేశం నేడు పాకిస్థాన్‌కు 788 మంది పాక్ యుద్ధ ఖైదీలను, పౌరులను తరలించింది.

వీరిలో 35 మంది అధికారులున్నారు.

పాలస్తీనా విముక్తి సంస్థకు ఢిల్లీలో కార్యాలయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

న్యూఢిల్లీలో ప్రత్యేక కార్యాలయం పాలస్తీనా విముక్తి సంస్థకు అనుమతివ్వాలన్న మీదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది.

అయితే ఈ విషయాన్ని పాలస్తీనా విముక్తి సంస్థ భారత్‌ను ఎప్పుడు కోరలేదని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

ఇరాన్ పంపించిన ఒప్పందంపై చిక్కుడు సంతకాలు జరిగాయి

ప్రియమైన శ్రీ జయప్రకాశ్,

స్వాతంత్ర్యానంతర పరిణామాలలో మన దేశం ఒక మలుపును చేరుతున్న దశలోనూ, మన జాతీయ జీవనంలో కీలకమైన సందర్భంలోనూ, ఇటీవల మీ మాసాల్లో మీరు రాజకీయాల్లో ఎంత చురుకుగా శ్రద్ధ కనబరుస్తున్నందువల్లనూ నేను మీకు ఈ బహిరంగ లేఖ వ్రాయడానికి పూనుకున్నాను.

స్వాతంత్ర్యానికి పూర్వదశలో మన జనతలో స్నేహం దృష్ట్యానూ, నేను లేవనెత్తుతున్నవి సమస్యలకు విస్తృతి హంగా ప్రజలలో పాలుపంచుకుంటూ మీ నుండి బహిరంగ వివరణను వినడానికి అనక్తిలో ఎదురయిన్నున్న దృష్ట్యానూ మీరు దీన్ని లేఖకు సిద్ధాంతపరమైన, సమకాలీనమైన సమాధానాన్ని యిస్తారని అశిస్తున్నాను.

ఇటీవల మీరు భారతదేశం రెండవ 1942 దశకు పోతున్నదని అని వచ్చే ప్రకటించారు. ఘటనలు దూసుకొస్తే ఆ దశలో మీ అతిగానూ ప్రకారం నడవటానికి మీరు ప్రయత్నం చేస్తున్నారు.

జాతీయ స్వాతంత్ర్యాన్ని సాధించాలంటే 1942 ఉద్యమం యొక్క స్పష్టమైన ప్రకటిత ఆశయం. అంతే బ్రిటిషువారు. జాతీయ ఉద్యమం నాయకత్వానికి అధికారాన్ని అప్పగించటం.

గాంధీ, నెహ్రూ తదితరులతో కూడిన ఈ నాయకత్వం, అనేక దశాబ్దాలుగా చేసిన త్యాగాలు, పడిన కష్టాల ప్రాతిపదికపై మన దేశంలోని బహుళ సంఖ్యాక ప్రజల కూడా ప్రజాసమీకరణ యొక్క విశ్వాసాన్ని చూరగొంది. అంతేకాదు స్వాతంత్ర్యం సంపాదించిన అనంతరం ఏర్పడబోయే ప్రభుత్వం యొక్క ప్రజాతంత్ర స్వభావాన్ని నిర్ధారించే విస్తృత కార్యక్రమం, సిద్ధాంత ప్రాతిపదికపైన, స్వాతంత్ర్యం సంపాదించిన అనంతరం అమలు జరుపబోయే సామాజిక ఆర్థిక విధానాల ప్రాతిపదికపైన కూడా ఈ నాయకత్వం ప్రజా విశ్వాసాన్ని చూరగొంది.

అవును మన ప్రజలకు, ఎవరికి వ్యతిరేకంగా పోరాడుతున్నామనేదే కాక ఎందుకొరకు పోరాడుతున్నామనేది కూడా స్పష్టంగా తెలుస్తున్నది.

ఇటీవల మీరు రెండో 1942 వ ఉద్యమాన్ని గురించి కబుర్లాడుతున్నప్పుడు అధికార కాంగ్రెస్ నాయకత్వానుండి ఈ కియాదికరాల పరిశీలకులకు అదివి కలాలవేది మీ ఉద్దేశం. కొన్నిసార్లుగా యిబ్బందిపడుతున్న సామాన్య ప్రజలు, ముఖ్యమైన ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాజకీయాధికారాన్ని "ఎవరికి దక్కుతుంది ఎవరికి" అని అడిగే హక్కు మాకులేదా?

అదేమంత పెద్ద విషయం కాదని దాన్యతగల మీరు ఆ మాట యిస్తారని, తరాలకు యిచ్చుకోవలసిన నేను విశ్వసించలేను. దేశ ఎజండాగానీ, దానికి వాయకత్వం సమకూర్చటానికి ప్రయత్నించేదాగానీ ఇటువంటి సమస్యపై జరుగుతుంటే ఆలస్యం ప్రజలకు అతికినట్లు, దయుర్యతలకు, అవసరికి వ్యతిరేకంగా పోరాడటం యిప్పటికన్నా దారుణమైన పరిస్థితికి ఎడిపోయేటానికి మాత్రమే కాదు.

అందువల్ల పార్టీ రహిత ప్రజాస్వామ్యమనే నినాదమ్మీద మీరు మాట్లాడుతున్నారని నేను తెలుసుకున్నాను. ఆ నినాదం సిద్ధాంతం పరంగానూ, ఆచరణీయాన్ని పోలుగేది కాదని తెలుసుకోలేని సత్యంగా విరుపందగదేదంటే, ఆ నినాదమే తిరిగి వివరించవలసిందే లేదు.

కాని కొన్ని ఆలోచించే ప్రశ్నలకు, అందులో పాలుపంచుకుని మిమ్మల్ని గౌరవించే వారున్నారని నాకు తెలుసు - స్వచ్ఛమైన, అవినీతికి అన్యాయంలేని పార్టీ రహిత ప్రజాస్వామ్యంకోసం మీరు జరిపే పోరాటం నిండిపోతే, స్వతంత్రపార్టీ, జనసంఘ్, అదే కాలకు చాలా హానికరమైనవటంటి యాదీలు సృష్టించబడుతాయి. పరిస్థితిలో ఉన్న ఈ నినాదం ఎవరికి ఎక్కడ ఎలా ఉపయోగపడుతుందో ఆలోచించటం అవసరం.

ఇప్పుడు మీరు ఆ పార్టీలకు సభ్యులుగా లేకపోయినప్పటికీ, ఆ పార్టీలు మీ నినాదాన్ని ఉపయోగించుకుంటే, మీ ఉద్యమం ఆ పార్టీలకు ఉపయోగపడుత

రైల్వే కార్మిక సమస్యలపై చర్చలు

కొంత పురోగతి సాధించబడిందని ఫెర్నాండెజ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

రైల్వే కార్మిక సమస్యలపై డిప్యూటీ మంత్రి శ్రీ కురేషీ, కార్మిక ప్రతినిధులమధ్య నేడిక్కడ జరిగిన చర్చల్లో "కొంత పురోగతి సాధింప బడిందని" జాతీయ సమన్వయ కమిటీ కన్వీనర్ శ్రీ జార్జి ఫెర్నాండెజ్ వెల్లడించారు.

చర్చల అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పై విషయం తెలిపారు. తర్వాత వారు గంటసేపటి కొనసాగాయి.

"మొత్తానికి ప్రారంభం ప్రారంభించాం. ఇంకా ప్రధాన సమస్యలపై నిర్ణయాలు తీసుకోనేలేదు" అని ఆయన చర్చలపై వ్యాఖ్యానించారు.

300 కు మించి రైల్వే కార్మికులున్న కాలనీలలో చౌక డిపోలు తెరవడానికి ప్రభుత్వం సిద్ధంగావున్నదని మంత్రి కురేషీ చర్చల్లో విడ్డించారు. చౌకడిపోలకు అదనపు సరుకు చేయడానికి గడువు పొడిగించే విషయమై రైల్వే మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించవలసి వుంటుందని ఇది ఇప్పటికే జరుపుతూ ఉంటుందని పోతే ఇక పరిష్కరించవలసిన సమస్యలు చర్చల విషయం.

పరిష్కరించవలసిన అన్ని కేసులను మొత్తంగా ఉపసంహరించుకోవలసిందిగా తాను ఉత్తరువు నివ్వలేనని మంత్రి అన్నారు. పరిష్కరించవలసిన కేసులను జాబితా మొత్తం తనకిస్తే వాటినిపరిశీలించి "సరిదిద్దుతానని" మంత్రి హామీ యిచ్చారు.

పరిష్కరించవలసిన సమస్యపై సుదీర్ఘ చర్చలు జరిగినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదనీ ఇండియన్ రైల్వేమెన్స్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎ. పి. శర్మ విలేకరులతో అన్నారు.

అన్ని పరిష్కరించవలసిన కేసులను ఉపసంహరించుకోవాలని చర్చల్లో కార్మిక ప్రతినిధులు ఎట్టు పట్టారని భారతీయ రైల్వే మజ్దూర్ అధ్యక్షులు శ్రీ జి. ఎస్. గోఖలే అన్నారు.

రైల్వేకు రద్దుచేసిన ప్రభుత్వ తర్వాత చర్చల సందర్భంగా కార్మిక నాయకులు ఇండియాలోనూ, అందుకు మంత్రి పరిస్థితి సంతృప్తి యివ్వలేదని శ్రీ ఫెర్నాండెజ్ విలేకరులతో అన్నారు.

ఇప్పటికే దాదాపు 200 రైళ్ళను రద్దు చేసిన రైల్వే అధికారుల తెగ్గొట్టే నిర్ణయం పట్ల నార్తర్న్ రైల్వేమెన్స్ యూనియన్ నేడాక ప్రకటనలో విచారం వ్యక్తంచేసింది. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోడానికి రైల్వే కార్మికులు సిద్ధంగా వున్నారని ప్రకటన తెలిపింది.

రైల్వే ఎంప్లాయీస్ సంఘ ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 27

ఐ.ఎన్.టి.యు.సి. అనుబంధితమైన దక్షిణమధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘానికి చెందిన 4 వేలమందికార్మికులు సమ్మెలో పాల్గొనలేదనీ దక్షిణమధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి నేడిక్కడ తెలిపారు.

సమ్మె రాజకీయ దురుద్దేశంతో ప్రారంభించబడుతున్నదనీ, సమ్మెవలన దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందనీఆయనచెప్పుకున్నారు

ఆహారసంస్థ అధికారుల నిరక్ష్య వైఖరి

గుంటూరు, ఏప్రిల్ 27

సంవత్సరాల్ల అత్యంతకాల పోవడంతో గుంటూరు సిద్ధాంత ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

ఈ నెలలో గుంటూరు జిల్లాకు రావలసిన సుమారు 720 టన్నులు, ఇదివరకే జనవరి, ఫిబ్రవరి మార్చి నెలలకు రావలసిన 280 టన్నులు కలుపుకుంటే మొత్తం వెయ్యి టన్నులు సరోసారులు చెయ్యడానికి పరిపాలనా ఆహారసంస్థ అధికారులు చేయకున్నారు. రవాణా సౌకర్యాలు లేనందున మేము చేయగల్గింది ఎమీలేదని అధికారులు చెబుతున్నారు.

కోటా సంతకాలు లేనందున్నప్పటికి జిల్లాకు మార్కెట్లో విపరీత ధరలకు కొనవలసి వస్తున్నది.

ఈ పరిస్థితుల్లో జిల్లాకు రావాల్సిన వెయ్యి టన్నుల సంతకాలను వెంటనే లారీలలో రవాణా చేయించుటకు డి. యస్. పి. తగిన తర్వాత తీసుకోవాల్సిందిగా కోరుతూ శాసనసభ్యులు ఏ. యస్. శ్రీ కనకసత్తి వాగ్యా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఆస్పత్రికి విద్యుదీకరణ

అమ్మంపేట, ఏప్రిల్ 21

గుంటూరుజిల్లా, పత్తిపాడు, జాలారా అమ్మంపేటలోని పరిదాపాతి సమితి అస్పత్రి విద్యుదీకరణను ఈనెల 18 న గుంటూరు జిల్లా ఎపిషో ఉపాధ్యక్షులు శ్రీ నూతలపాటి హనుమంతరావు ప్రారంభంచేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు డా॥ పాలెం వెంకట్రావు అధ్యక్షత వహించారు. డా॥ పై. కృష్ణగిరిరావు వందన సమర్పణచేశారు. వేల్పూరు యువకుడు పరిపాటి "ఎల్లిసమయి" నాటకం ప్రదర్శించి జరిపింది.

విశాఖ రేవు కార్మికుల ఆందోళన విరమణ

విశాఖపట్టణం, ఏప్రిల్ 27

విశాఖపట్టణం రేవు కార్మికులు నిరంతరధరణమేరకు సవి ఆందోళనను నేడు విరమించారు.

ఒక కార్మికునిపై జరిపేసిన పన్నెన్నడ ఉత్తరువును రేవు అధికారులు ఉపసంహరించుకున్న పరిణామంగా ఆందోళన విరమించారు.

విశాఖపట్టణం రేవు కార్మికుల యూనియన్ గౌరవాధ్యక్షులు శ్రీ ఎం. వి. భద్రం నేడిక్కడ మంత్రి రిల్లి బయలుదేరారు.

కార్మిక సమస్యలపై చర్చించేందుకు మంత్రి ఆహ్వానంపై ఆయన రిల్లి వెళ్ళారు.

'సమూల విప్లవం' — వాజ్‌పాయ్

అహ్మదాబాద్, ఏప్రిల్ 27

అవినీతి నిర్మూలనకు, ప్రజలను జాగృతి చేసే విధానాలకు, ఎన్నికల పద్ధతిలో తీవ్ర మైన మార్పులకు, దొంగ డబ్బును రద్దు చేసేందుకు, ఎన్ను విధానంలో మార్పుకు 'సమూల విప్లవం' జరపాలని జనసంఘ్ నాయకులు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ నేడిక్కడ అన్నారు.

ఎన్నికల విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఎడు కమ్యూనిస్టేతర ప్రతిపక్ష పార్టీల ఐక్యీకరణకు సంకల్పించిన ప్రతిపాదన ఏట్ట పూర్తం పిలిచిన్నాడు.

అయితే తమ పార్టీ అందులో చేరే విషయమై యింతవరకు ఆలోచించలేదని తెలిపాడు.

బీహారు, గుజరాత్ ఆందోళనలో జరిగిన హింసాకాండను ఆయన ఖండిస్తూ ఆందోళనలు శాంతియుతంగా జరగాలని అన్నారు.

బీహారు సమస్యను పరిష్కారం కానన సభను రద్దు చేయడమే సరైన పరిష్కారం అక్కడ హింసా తర్వాతి జరగకుండా బోధించడం వలన ఆందోళన సమసి పోయిందని అన్న కోణంలోనే అన్నారు.

ఆగస్టు లోపల గుజరాత్, ఉపఖండంలో ఎన్నికలు జరపాలని ఆయన డిమాండు చేశారు.

హర్తాళ్ జయప్రదానికి విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 27

అధిక ధరలకు విరసనగా మే మూడవ తేదీన హర్తాళ్ జరపవలసిందిగా నేడిక్కడ జరిగిన రామనక్షపార్టీల, కార్మిక, ప్రజా సంఘాల సమావేశం విజ్ఞప్తి చేసింది.

వివిధ కార్మిక ప్రజాసంఘాలకు చెందిన 70మందిప్రతినిధులు పాల్గొన్న ఈసమావేశానికి పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ యం. ఉదయ భాస్కరరావు, పట్టణ మార్క్సిస్టునాయకులు శ్రీ యస్.కె మదార్, పట్టణ సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ కారావు లక్ష్మణరావు, పురప్రముఖులు శ్రీ కాట్రగడ్డ నారాయణరావులు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు.

హర్తాళ్‌ను జయప్రదంచేసి, ఆ రోజు సాయంత్రం జరిగేప్రదర్శనలో పాల్గొనవలసిందిగా సమావేశం ప్రజలకు విజ్ఞప్తిచేసింది.

నిత్య కార్యాచరణను అనుసరిస్తూ హర్తాళ్‌కు తమ పూర్తి లోన్మాటను ప్రకటిస్తూ పట్టణ మార్క్సిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ అమృత రాములు, సోషలిస్టు కార్యదర్శి శ్రీ సి. వి. నరసింహారావు, ముఖ్య వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీ యం. అప్పారావు పట్టణ ప్రెస్ యూనియన్ నాయకులు శ్రీ జి. రాజశ్యామమూర్తి ఆల్యామినియం రేకు వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీ బోయి సత్యం, సమాజవాది యువజన సభ నాయకులు శ్రీ నాయుడు సాగరశిరావు అంతి-తిపాల ఉద్యోగుల నాయకులు శ్రీ యస్, ఎం. గౌలిక్, పట్టణ పి. ఐ. టి. యు. నాయకులు శ్రీ పి. దివాకర్, మహిళా సంఘం నాయకురాలు కె. విజ్ఞావతి ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. రమణయ్య, పట్టణ యూత్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వెంకటనారాయణ, కృష్ణాజిల్లా ఆర్. టి. సి, ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ బి. రామారావు, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. వి. సుబ్బయ్య, తంతి, తపాలా ఉద్యోగుల నాయకులు శ్రీ డి. వెంకటేశ్వరరావు, ఆర్ ఇండియా రైల్వే వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు శ్రీ కనకమర్మ ఉపాధ్యాయ నాయకులు శ్రీ కొరాడ ఆదికేశయ్యలు ప్రసంగించారు.

సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ వెల్లంకి సుబ్బారావు తొలుత సమావేశాన్ని ప్రారంభించారు. మే మూడవ తేదీ కార్యక్రమాన్ని ఏ విధంగా నిర్వహించాలనే విషయాలను ఆ రోజు తిరగనపి, హోటళ్ళతో సహా అన్ని వ్యాపార వాణిజ్యసంస్థలు మూసివేయవలసిందిగా తెలియజేశారు. ఆయన ప్రవేశపెట్టిన తీర్మానాలను సమావేశం ఆమోదించింది.

దాని కార్యక్రమ నిర్వహణకు సమావేశం ఒక కమిటీని ఎన్నుకున్నది. పట్టణ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ అప్పనపాటి రామచంద్రరావు, పట్టణ మార్క్సిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ అమృత రాములు, సోషలిస్టుపార్టీ నాయకుడుశ్రీయం నారాయణరావు, సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ వెల్లంకి సుబ్బారావు, పి. ఐ. టి. యు. నాయకులు శ్రీ పి. దివాకర్ లు ఈ కమిటి సభ్యులు. మరికొంత మందిని కో ఆప్ట్ చేసుకొనవలాని యీకమిటికి అధికారం యివ్వబడింది. (పి.పి)

ఉపఖండంలో శాంతికి కృషి కొనసాగింపు

బంగ్లాదేశ్ ప్రధానిముజిబుర్‌రహ్మాన్ ఉద్ఘాటన

ఢాకా, ఏప్రిల్ 27

ఉపఖండంలో నడ్చే మాసాల్లో శాంతి, ప్రగతికై కృషి కొనసాగుతుందని బంగ్లాదేశ్ ప్రధాని ముజిబుర్‌రహ్మాన్ నేడిక్కడ జరావాదం వ్యక్తం చేశారు.

ప్రస్తుతం తమ దేశంలో నర్యటిస్తున్న బల్గా అధ్యక్షులు నెనిన్ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందు సందర్భంగా ప్రసంగిస్తూ ఆయన ఆలా అశాభావం వ్యక్తంచేశారు.

దారిద్ర్యం, ఆకలి, రోగాలు, నిరుద్యోగం, నోట్ల ముమ్మరం, ధరల పెరుగుదల లాంటి సమస్యలు వర్తమానదేశాలు ఎట్టి పీడిస్తున్నాయని ఆదేశాలు తమ వనరులను పరస్పర సహకార పద్ధతిలో సమీకరించుకోవడం ద్వారానే తమ సమస్యలను పరిష్కరించుకోగలవని ఆయన అన్నారు.

ఈ విషయమై అగ్నియాసియాలోని అన్నిదేశాలతోబంగ్లాదేశ్ సహకరిస్తుందన్నారు.

బంగ్లాదేశ్, పాకిస్తానల మధ్యవున్న సంబంధాలపట్లఆయనసహర్షంవ్యక్తంచేశారు.

రోడ్డురోలర్ల ఉత్పత్తి కర్మాగారానికి ప్రారంభోత్సవం

నాగపూర్, ఏప్రిల్ 21

ప్రభుత్వ రంగంలోవున్న గార్టిన్ రిచ్ వర్క్‌షాపులో రోడ్డు రోలర్లను ఉత్పత్తి చేసే కర్మాగారానికి రక్షణ ఉత్పత్తుల శాఖ మంత్రి శ్రీ వి. సి. శుక్లా నేడు ప్రారంభోత్సవం జరిపారు.

మినీ సూపర్‌బజార్ బెంజి సెంటర్ వద్ద

విజయవాడ, ఏప్రిల్ 27

ఎట్టకేలకు బెంజి కంపెనీ సెంటర్ వద్ద త్వరలో మినీ సూపర్‌బజార్‌ను ప్రారంభించనున్నట్లు సూపర్‌బజార్ మానేజింగ్ డైరెక్టరు శ్రీ యం. ప్రభాకరరావు నేడు తెలిపారు.

మినీ సూపర్‌బజార్‌లో ఏడు స్టాల్స్ వుంటాయి. మెయిన్ సూపర్‌బజార్‌లో త్వరలో గ్రాసరీస్ రికార్డులను అమ్మే సెక్షన్‌ను ప్రారంభిస్తారు. (పి. పి)

మే 15 లోగా 10 లక్షల సంతకాల సేకరణ

బీహార్ శాసనసభ రద్దు ఆందోళనను తిప్పికొట్టవలసిందిగా

జగన్నాథ్ పర్కార్ పిలుపు

పాట్నా, ఏప్రిల్ 27

రాష్ట్ర శాసనసభ రద్దుకోసం సాగుతున్న ఆందోళనను వ్యతిరేకంగా మే 15 లోగా 10 లక్షల సంతకాలు సేకరించవలసిందిగా బీహార్ కమ్యూనిస్టు సమితి నేడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది.

రాష్ట్ర సంపర్క సమితి మరికొన్ని మిత్ర పార్టీల నాయకత్వాన బీహార్‌లో గత కొద్ది రోజులుగా శాసనసభ రద్దుకు ఆందోళన కొనసాగుతున్న విషయం పాఠకులకు తెలిసిందే.

పర్సి అభివృద్ధి నిరోధకనియంత్రణ్యాన్ని స్థాపించి ఉద్దేశంతోనే శాసనసభ రద్దుకు ఆందోళన కొనసాగుతున్నదని బీహార్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ జగన్నాథ్ పర్కార్ నేడాక ప్రకటనలో అందించారు.

శాసనసభ్యులతో సంప్రదించగా రాజీనామా చేయించేందుకు మెజారిటీ సహా ఎక్కడ ఎలాంటి ప్రయత్నం జరిగినా దానిని తిప్పికొట్టవలసిందిగా ఆయన పార్టీ సభ్యులకూ, హితులకు విజ్ఞప్తి చేశారు.

బీహార్ సహకారశాఖ కార్యదర్శి సస్పెండ్

పాట్నా, ఏప్రిల్ 26

సహకారశాఖ కార్యదర్శి శ్రీ అర్.అర్. ప్రసాద్ (ఐ.ఎ.యస్.) ను బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ నేడు సస్పెండ్ చేశారు.

అవినీతి చర్యలకు పాల్పడినందుకు ఆయన్ను సస్పెండ్ చేయడం జరిగింది.

అవినీతి అరోపణలపై వలసగురు పశు డిప్యూటి మేజిస్ట్రేట్ పర్వీనులను కంపల్సరిగా రిటైర్ చేస్తూ ముఖ్యమంత్రి ఉత్తర్వులు జారీచేశారు.

అరుగురు లెజిస్లేటర్ల ప్రకటన

మంత్రివర్గంలో స్థానానికి కాదు ప్రయత్నించడంలేదని, అసలు 'లెజిస్లేటర్ పార్టీ' నాయకత్వం మార్చాలు ఆందోళన జరుపుతున్నామని అసమ్మతి వర్గీయులైన అరుగురు కాంగ్రెసు లెజిస్లేటర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థుల ఆందోళనవల్ల ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనటంలో విఫలమైన ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ రాజీనామా చేయాలని వారన్నారు.

పాట్నాలో ముగురు వ్యక్తులకు గాయాలు

పాట్నా, ఏప్రిల్ 27

పాట్నా నగరంలో నేడు విద్యార్థులు విడిచిన 'బంద్ కర్ఫ్యూ'ను వ్యతిరేకించిన వారికి, విద్యార్థులనుతరిగిన తర్వాతలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారని అధికార వర్గాలు తెలియ చేశాయి.

ఒకవ్యక్తి కత్తితో పొడవడం జరిగింది. మొత్తం 62 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

బీహార్‌లో పాలపొడి డబ్బాలు స్వాధీనం

ఛాత సంఘర్ష సమితి వాలంటీర్ల చే

పాట్నా, ఏప్రిల్ 27

మోతీహారీలోని ఛాత సంఘర్ష సమితి వాలంటీర్లు నిన్న అంధ్రప్రదేశ్‌కు రవాణా సంస్థ ఎజెన్సీపై దాడిచేసి, పిల్లలకు ఎసికి తప్పే పాలపొడి నిలవలను స్వాధీనం చేసుకున్నారు. 1వ డిపెంబరులో యీ పాలపొడి నిలవలు యిక్కడకు వచ్చినట్లు యిక్కడకు అందిన సమాచారం ద్వారా తెలియవచ్చింది

గత బదు నెలలుగా యీ జిల్లాలో పిల్లల పాలపొడికి తీవ్రమైన కొరత ఏర్పడింది. ఆ పాలపొడికి నిలవలుదిచిన వ్యక్తి ఎవరో సాక్షుపెన్ తెలియరి తీసుకోడంలేదు.

మార్కుల పద్ధతికి స్వస్తి

శ్రీ జాకబ్ సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 27

అవినీతివర్ధకులు, అనర్హులకు లేకుండా పబ్లిక్ పరీక్షలను నిర్వహించవలసి ఎక్కడో మార్కులపద్ధతికి స్వస్తిచెప్పడం మంచిదని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ శ్రీ జాకబ్ నేడిక్కడ యూనివర్సిటీలను సూచించారు.

ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకోత్సవ సభలో మాట్లాడుతూ ఆయన పై విధంగా సూచించారు.

యూనివర్సిటీ విద్యావిధానం అస్తవ్యస్తం. అయోమయంగా తయారైందని అనేక యూనివర్సిటీలు తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నాయా లేదా అన్న విషయాన్ని ఉపాధ్యాయులు, పాలకులు పునరాలోచించుకోవాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన అన్నారు.

యూనివర్సిటీ గ్రాంట్స్‌కమిషన్ ప్రధాన బాధ్యత యూనివర్సిటీ ప్రమాణాలను కాపాడటమే అయినప్పటికీ విద్యాశాఖ అధికారులు, టీచర్లు ఆ విషయమై కృషిచేయకపోతే ఆ కార్యం సాధించడం కష్టమని శ్రీజాకబ్ అన్నారు.

ఎటి పట్టినా దేశంలో యూనివర్సిటీలు

కాంగ్రెస్ కార్యవర్గానికి దాసమున్షీ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ శాశ్వతరీతిగా కాంగ్రెసుకు నాయకత్వం వహించాలని సీనియర్ మంత్రులు పాల్గొన్న కార్యక్రమాలను నిర్వహించేందుకు వీలుగా మంత్రివర్గంలోనుండి కొందరిని ఎంపిక చేయాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్.కుమారస్వామి దాసమున్షీ నిన్న కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో పాల్గొనారు.

కార్యవర్గ సమావేశానికి అందచేసిన పత్రంలో పై విధంగా పేర్కొన్నారు.

కాబినెట్ పథకం పై ఎల్వాలికి దారి తీసిన తప్పులు, పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలని ఆయన సూచించారు.

ఉన్నత స్థానాల్లోవున్న కాంగ్రెస్ నాయకులు క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడి నప్పటికి తప్పించుకొంటున్నారని, యువకులు చేసిన చిన్నపొరపాట్లు ఎడ నాయకులు కఠిన పై ఖరీ అవలంబిస్తున్నారని అన్నారు.

దేశంలోని రాజకీయ, ఆర్థిక పరిస్థితి జరిగిన తర్వాత పార్టీ సభ్యులు, కార్యక్రమాలు అనులనపరిచడంలో నాయకత్వం విషయం గావడంచేత సంతృప్తిని కోరకలు అధిక ధరలవలన ప్రజల్లో అసంతృప్తి ప్రబలిందని విమర్శించారు

ప్రధానంగా శ్రీ చంద్రశేఖర్, శ్రీ వాసిలాల్ రవి. శ్రీ ప్రియుంజన్‌దాస్ మున్షి అగ్రనాయకత్వాన్ని విమర్శించారు.

దేశంలో ఏర్పడినపరిస్థితిని దృష్టిలోనుంచి కార్యక్రమం అందజేయడం లేదని వారు అన్నారు.

ఇది ఇలావుండగా ఈ రోజు జరిగిన కార్యవర్గ సమావేశంలో కార్యక్రమాన్ని సిద్ధం చేయడానికి శ్రీయుతులు డి. పి. ధార్, చంద్రశేఖర్, చంద్రజిత్ యాదవ్‌లతో ఒక ఉపసంఘాన్ని నియమించడం జరిగింది.

ఈ రోజు చర్చలు అసంపూర్తంగా జరిగాయి. తిరిగి రేపు చర్చలు కొనసాగుతాయి.

కొప్పెర పాడులో రెవెన్యూ అధికార్ల ఆగడాలు

శ్రీలపైరూదానిర్బంధచర్యలు

అద్దంకి, ఏప్రిల్ 28

ప్రకాశంజిల్లా, అద్దంకితాలూకా కొప్పెర పాడులో దాన్యం లెవీ పెనాల్టీల వసూళ్ళ పేరిట రెవెన్యూ అధికారుల దౌర్జన్యాలు నానాటికి మితిమీరిపోతున్నాయి. ఈనిర్బంధచర్యలలోభాగంగా పొలాలు సాగుచేస్తే దాన్యం తీసుకొనిపోవడమేగాకుండా శ్రీలు, పురుషులు అనే విచక్షణలేకుండా అరెస్టులు చేయడం జరుగుతూంది. పుట్టా మంగమ్మ, నర్సమ్మ, అమె కోడలు వెంకాయమ్మలను లెవీ యివ్వ లేదన్నసాకుతో అరెస్టుచేసి వంతిమాగులూడు పోలీసు స్టేషన్లో నిర్బంధించడం జరిగింది.

పెనాల్టీల నిర్బంధ వసూళ్ళు విలువుచేయ వలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఒంగోలు సబ్‌కలెక్టర్ వసూళ్ళతో యీ నిర్బంధచర్యలు సాగుతున్నాయి. అత్యధిక పన్నులు చేసిన దాన్యం తులించుకు పోతున్నారు.

ఈ గ్రామంలో ముప్పాల నిరన్న అనే రైతు యింట్లో లేనప్పుడు పురి పాలగొట్టి 40 బస్తాల దాన్యం తీసుకొని వెళ్ళారు. అలాగే పోలరాజు యింట్లో లేనప్పుడు 73 ఏండ్ల ముసలి తల్లి నిలదీసినా లెక్కచేయక 24 బస్తాల పురి పగులగొట్టి తీసుకొని వెళ్ళారు. పుట్టా మనాయింటి నుండి 8 బస్తాల మిసుమూరు, ఒక బస్తా అనుదాలు, రెండుబస్తాల దాన్యం తీసుకుపోయారు అయన యింట్లో శ్రీలను పోలీసు స్టేషనో నిర్బంధించడం ఈ అక్రమ జప్తులన్నీ డిమాండ్ నోటీసులు యివ్వకుండా ఉత్తి వ్యతిరేకంగా జరిపినవనివి.

ఈ గ్రామస్థులు పెనాల్టీల నిర్బంధ వసూలు అపుచేయాలని ప్రభుత్వానికి 15.7.72 న అర్జీ పెట్టుకోగా వసూళ్ళు అపుచేయాలని ప్రభుత్వం జిల్లాకలెక్టర్‌ను ఆదేశిస్తూ ఉత్తర్వు యిచ్చింది. (మెమో నెం. 2624 171.72 తేది 7.12) అయినా రెవెన్యూ అధికార్లు యిలా అక్రమ చర్యలకు పాల్పడ టంపట్ల గ్రామ రైతాంగంలోఆగ్రహం చెస్తోంది జిల్లా కలెక్టర్, హైదరాబాద్‌లోని ఉన్నత అధికార్లు తోడ్పాటు చేసుకొని ఈ దౌర్జన్యాలను అరికట్టాలని రైతులు కోరుచున్నారు.

వృద్ధాప్య పింఛనుకు దరఖాస్తులు

జిల్లా కలెక్టర్ ప్రకటన

విజయవాడ, ఏప్రిల్ 27

65 సంవత్సరాలు పైబడిన వయస్సు కలిగి ఆదరణలేకవున్న వ్యక్తులు వృద్ధాప్య పింఛనుకొరకు దరఖాస్తులు పంపుకోవచ్చు నని కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ కె.ఆర్. వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలియ చేశారు

ఆ ప్రకటనలో వికలాంగులైన వ్యక్తులు వయస్సుతో నిమిత్తంలేకుండా దరఖాస్తులు పంపుకోవచ్చునని తెలియ చేశారు.

ఔరంగాబాద్‌లో రాష్ట్రవాణాబంద్

ఔరంగాబాద్, ఏప్రిల్ 27

మరాఠ్వాడ ప్రాంతాన్ని త్వరితంగా అభివృద్ధి చేయాలని, ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తొలగించాలని విద్యార్థులు ప్రారంభించిన ఆందోళన సందర్భంగా నేడు 'రాష్ట్ర రవాణా బంద్' జరిగినట్లు అధికార వర్గాలు తెలిపాయి

రవాణా కాకకు చెందిన అన్ని బస్సులు ఆగిపోయాయి. ఆందోళనకు తోడ్పాటుగా వాణాకాకు సిబ్బంది సమ్మె చేశారు.

కృష్ణలంకలో దోపిడీ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఏప్రిల్ 21

కత్తులు ధరించిన దాదాపు 1 నుండి దొంగలు కృష్ణలంకలో నిన్న తెల్లవారు యామున ప్రజలను బెదిరిస్తూ శ్రీల మెడల నుండి బంగారు గొలుసులను త్రెంచుకు పారిపోయారు.

దొంగలు రెండు బ్యాచీలుగా విడిపోయి ఒక బ్యాచ్ అరుణోదయ విద్యాలయపు శ్రీల నుండి బంగారు గొలుసులను త్రెంచుకు వెళ్తుండగా, మొదటి బ్యాచ్‌ను పట్టుకొనటానికి ప్రయత్నించిన ప్రజలపై రాళ్ళు విసురుతూ కత్తులు చూపి భయపెట్టి పారిపోయారు ఏ ఒక్కరు దొంగా దొరకలేదు. ఈ వరుస కృష్ణలంక పోలీసులు భయభ్రాంతులను చేసింది.

ప్రధాన బాధ్యతను నిర్వర్తించలేక పోతున్నారు

పోస్ట్ డిగ్రీలు వద్దు ఉద్యోగాలు కావాలి

డిగ్రీలు అందచేస్తున్న సమయంలో కొంతమంది కాన్వొకేషన్ తంతును నిరసిస్తూ "మాకు పోస్ట్ డిగ్రీలు వద్దు - ఉద్యోగాలు కావాలి" అంటూ నినాదాలిచ్చారు.

గుజరాత్‌లో 179 సార్లు కాల్పులు

రాష్ట్రపతి పాలనలో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

గుజరాత్‌లో రాష్ట్రపతిపాలన విధించిన అనంతరం 27 పట్టణాలలో 179 ప్రాంతాలలో 171 సార్లు పోలీసులు కాల్పులు జరిపారని మొన్న రాజ్యసభకు తెలియజేయబడింది.

పరిణామంగా 47 మంది మరణించారని, 202 మంది గాయపడ్డారని, మరణించినవారి కుటుంబాలకు ఒక్కొక్కదానికి రు. 5 వేలు, గాయపడినవారికి రు. 2,500 ఎక్స్‌గ్రేషియాను రాష్ట్రప్రభుత్వం చెల్లించిందని తెలిపింది.

ధర్నాకు నిర్ణయం

గుంటూరు డివిజన్ విద్యుత్ కార్మికులచే

గుంటూరు, ఏప్రిల్ 27

ఆంధ్ర ప్రావిన్షియల్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (గుంటూరు డివిజన్) కార్యవర్గ సమావేశం ఈ నెల 28 న ఆక్కడజరిగింది. ఎంప్లాయీస్ యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ ఎమ్ వి నారాయణ అధ్యక్షత వహించారు.

గుంటూరు డివిజన్‌లో పేరుకుపోయి ఉన్న అభియోగాలను పరిష్కరించుకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా, డివిజనల్ ఇంజనీర్ ఐకాయిదా చెల్లించుటకు ఎన్నాళ్లు చేయక పోవడం కార్మికులలో తీవ్ర అశాంతి కలగ డానికి కారణమైంది. ఇందువలన మే 2 వ తేదీలోగా ఈ ఎన్నాళ్లు చేయుంచనియెడల డి. ఇ. (అసరేషన్) ఆఫీసు ఎదుట ధర్నా జరుపుటకు నిర్ణయిస్తూ తీర్మానించారు.

విద్యుత్ సిబ్బంది సమ్మెకొనసాగింపు

పంజాబ్, హరియానాల్లో

చండీగఢ్, ఏప్రిల్ 27

పంజాబ్, హరియానాల్లో విద్యుత్‌సిబ్బంది సమ్మెకొనసాగుతుంది.

హరియానాలో మూడుచోట్ల, పంజాబ్‌లో ఒకచోట విద్యుత్‌సరఫరాచేయడానికై ప్రయత్నించిన ఘటనలు తెలియవచ్చాయి.

రెండు రాష్ట్రాల్లో విద్యుత్ సరఫరాకొనసాగుతున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి.

పంజాబ్‌లో సమ్మె ప్రారంభమైన 12 రోజుల్లోపల 1801 మందిని అరెస్టు చేశారు, అందులో 75 మందిని దేశ రక్షణ నిబంధనల క్రింద నిర్బంధంలోకి తీసుకొన్నారు.

హరియానాలో సమ్మెప్రారంభమైన నేటికి మూడోరోజున 90 శాతం సిబ్బంది పనులకు హాజరౌతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి

అయితే దీనిని ఎంప్లాయీస్ యూనియన్ ఖండించింది. 10 శాతం సిబ్బంది సమ్మెలో చేరారని యూనియన్ అధ్యక్షులు శ్రీ వి. డి. శర్మ తెలియచేశారు.

అంబేద్కర్ జయంతిసభ

విజయవాడ, ఏప్రిల్ 27

రాష్ట్రాంగ నిర్మాత, దళిత వర్గాల నాయకుడు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 83 వ జయంతి నేడిక్కడ జరిగింది.

కేంద్ర డిప్యూటి మంత్రి శ్రీ జి.వెంకటస్వామి ప్రధాన అతిథిగా హాజరైన యీ సమావేశంలో జిల్లా లేబరు అసిస్టెంట్ శ్రీ జి. నారాయణమూర్తి, శ్రీ ఆర్, ఎకాంబరం, లయోలా కళాశాల లెక్చరరు శ్రీ కె. బసవేశ్వరరావు, డాక్టరు త్రివుర వేని వెంకటేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు.

నిన్న జాతీయ నాయకులు శ్రీ యస్. లక్ష్మీనారాయణ సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ కె. సత్యనారాయణ తొలుత స్వాగతం పలికారు. శ్రీ కె. రమణయ్య వందన సమర్పణ చేశారు.

బ్యాంక్ లోనాల్ రైతుల సభ

ఏప్రిల్ 30 తేదీన అంచనలో

విజయవాడ, ఏప్రిల్ 27

జిల్లాకు, నర్సాపురం తాలూకాల్లోని బ్యాంక్ లోనాల్ ప్రత్యేకకు సుమారు 2 లక్షల 20వేల బ్యాంక్ లోనాల్ రైతుసంఘం

ఆసియాఅభివృద్ధిబ్యాంక చే రు.394కోట్లనిధిఏర్పాటు

వర్ధమాన దేశాల సహాయార్థం

కౌలాలంపూర్, ఏప్రిల్ 28

ఆసియాదేశాల అభివృద్ధికి సహాయ పడేందుకుగాను రు. 394 కోట్లతో ఒక నిధిని ఏర్పాటుచేసినట్లు ఆసియా అభివృద్ధి బ్యాంకు గవర్నర్ల బోర్డు అధ్యక్షులు శ్రీ వై. బి. చావన్ ప్రకటించారు.

మూడురోజులపాటు జరిగిన గవర్నర్ల బోర్డు సమావేశం నేడు ముగిసింది.

ముగింపు సమావేశంలో అధ్యక్షపదవి నుండి విరమించనున్న శ్రీ చావన్ పై విధంగా ప్రకటిస్తూ బ్యాంకు చరిత్రలో ఇది మైలురాయివంటిదని అన్నారు.

ప్రపంచ వ్యాపితంగా ఏర్పడిన ఇంధన సంక్షోభం, వస్తువుల కొరత, వర్ధమాన దేశాలపై వాటి ప్రభావాన్ని సమావేశం క్షుణ్ణంగా చర్చించిందని అన్నారు.

వర్ధమాన దేశాలపై వాటి ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదిరించేందుకు ఆసియా అభివృద్ధిబ్యాంకు కృషి చేయాలని అన్నారు. ఈ సంవత్సరం జూన్‌నుండి విడి అమలులోకి వస్తుంది.

బ్యాంకు అధ్యక్షులు వత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వర్ధమాన దేశాల ఆర్థికాభివృద్ధికి సహాయ పడేందుకు అవసరమగు వనరుల సమీకరణ కార్యక్రమాన్ని బ్యాంకు చేపట్టిందని అన్నారు.

పేదదేశాలకు తక్కువ వడ్డీకి రుణాలను మంజూరు చేయటానికి ప్రస్తుతం ఏర్పాటు చేసిన నిధి తొడ్పడగలదని అన్నారు.

న్యూజిలాండ్ ఆర్థికమంత్రి ఎన్నిక

ఆసియా అభివృద్ధి బ్యాంకు గవర్నర్ల బోర్డు అధ్యక్షులుగా శ్రీ చావన్ స్థానే, న్యూజిలాండ్ ఆర్థిక మంత్రి శ్రీ రబ్బు ఇ. రోలింగ్ ఎన్నికయ్యారు. సంవత్సరంపాటు ఆయన పదవిలో వుంటారు.

వచ్చే సంవత్సరం ఏప్రిల్ 24 నుండి 26వ తేదీ వరకు మనీలాలో తిరిగి సమావేశం జరపాలని గవర్నర్ల బోర్డు నిర్ణయించింది.

గిల్‌బర్ట్, ఎలిస్ దీవులను సభ్యదేశాలుగా చేర్చుకున్నారు.

ప్రభుత్వ కళాశాల అసిస్టెంట్ లెక్చరర్‌ను బదిలీ చేయాలి

విద్యామంత్రికిమెమొరాండం

విజయవాడ, ఏప్రిల్ 28

విజయవాడ ప్రభుత్వ కళాశాల అసిస్టెంట్ లెక్చరర్ శ్రీ అండవిల్లి సత్యనారాయణను బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ పాయింట్ కళాశాల విద్యార్థులు శుక్రవారం విద్యామంత్రికి ఇక్కడి మెమొరాండం ఇచ్చారు.

"కళాశాలలోని కొందరుమంది రింగ్ లీడర్లను పెంచి పోషిస్తూ ప్రిన్సిపల్‌కు వ్యతిరేకంగా విరాచారమైన పిటీషన్లు ఇస్తున్నారు" అని విద్యార్థులు విమర్శించారు.

ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో స్థానిక కళాశాలాహన కాలేజీలో పార్ట్ టైమ్ లెక్చరర్‌గా పని చేస్తూ, మరో పోటా కన్న తీసుకుంటున్నారని వెల్లడించారు. 18 ఏళ్ళ నుండి కళాశాలలో పని చేస్తున్న యీ లెక్చరర్ తన కిష్టంగిందని టీచర్లకు వ్యతిరేకంగా విద్యార్థులను రెచ్చగొడుతున్నారనీ, అందువల్ల చాయంకాలాలకు ఆయన తమకుఅక్కరలేదని విద్యార్థులు తెలిపారు. విద్యార్థుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న శ్రీ సత్యనారాయణను బదిలీ చేయాలని కోరారు. ఇవి లక్షణమే జరగకపోతే నిరాహారదీక్ష, ధర్నాలకు పూనుకోవలసి వస్తుందని హెచ్చరించారు.

సాయం కళాశాల నుండి ఉదయం కళాశాలకు తనను మార్చుచేయడం ఇష్టంలేని శ్రీ సత్యనారాయణ ఇష్టపడి, ముగ్గురు విద్యార్థులకో ప్రిన్సిపల్ పిలైన చర్యకు వ్యతిరేకంగా మెమొరాండం ఇస్తుందారు. మెమొరాండంలోని అంశాలతో పూర్తిగా విభేదిస్తున్నాం" అని వారు తెలిపారు.

యురేనియం అక్రమ రవాణా లోక్ సభలో

సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

అంపెడ్‌పూర్‌కు సమీపంలోనున్న జాదుగూడా పారిశ్రామిక సముదాయం నుండి యురేనియం అక్రమంగా రవాణా చేయబడుతున్నట్లు వచ్చిన వార్తలపట్ల మొన్న లోక్ సభలో కమ్యూనిస్టు, కాంగ్రెస్, పోషలిస్టు పార్టీల సభ్యులు ఆందోళనను వెలిబుచ్చారు.

ఈ విషయంపై ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఈ విషయాన్ని కాంగ్రెస్ సభ్యులు శ్రీ శంకర్‌దయాల్‌సింగ్ సభలో ప్రస్తావించారు. బాహ్యపక్ష విద్వేషంగా చైనా, పాకిస్తాన్‌లకు ఆయుధపరిజ్ఞానాన్ని తరలించడానికి అక్రమ రవాణా చేయబడుతున్నట్లు వచ్చిన వార్తలపట్ల ప్రభుత్వం ఇండియా పరిస్థితిపట్ల వ్యక్తపరుస్తుందని తెలిపారు.

ఆంతకు ముందు, ఇటీవల గెలిచిన సిక్కిం ఎమ్మెల్యే, రోడ్డాటిన్న దారక ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ పార్టీ ఏకగ్రీవ తీర్మానం చేసింది.

భాజీ లెంగ్‌పోర్జీ ఇంగ్రస్సనాయకత్వాన వచ్చిన సిక్కిం కాంగ్రెస్ ప్రతినిధి వర్గం ఇండియాలో భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకుంది. గత ఎన్నికలలో పార్టీ సాధించిన విజయాలను వివరించింది. సిక్కిం రాజకీయ పార్టీల మధ్య జరిగిన త్రిపక్ష ఒప్పందం అమలుకు చర్యలు తీసుకోవాలని కోరింది.

దాన్ని సంతోషంతో స్వీకరిస్తామని ప్రధాని తెలిపారు. సిక్కిం కాంగ్రెస్ అభ్యర్థులందరూ అఖండ మెజారిటీతో గెలుపొందినందుకు అభినందించింది. సిక్కిం ప్రజలు ఈ ఎన్నికలలో ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి ఒక మచ్చుతునక అని ప్రధాని పేర్కొన్నారు.

అభివృద్ధినిరోధకులకు వ్యతిరేకంగాపోరాటం

బీహార్ పి. సి. సి. నిర్ణయం

పాట్నా, ఏప్రిల్ 27

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నం చేస్తున్న అభివృద్ధి విరోధక శక్తులను, అక్రమ లాభార్జన ఎరుంకు, అక్రమ విద్యార్జనకు, బ్లాక్ మార్కెటీర్లకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాపిత ఆందోళన ప్రారంభించాలని బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ నిర్ణయించింది.

నేడు జరిగిన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం, జిల్లా కాంగ్రెస్ కమిటీల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సంయుక్త సమావేశం, అన్ని సమితి కార్యాలయాల ముందు మే 5 వ తేదీనుంచి 7 వ తేదీవరకు ప్రదర్శనలు జరపాలని, జిల్లా కేంద్రాలలో 12 వ తేదీన ప్రదర్శనలు జరపాలని నిర్ణయించింది.

రాష్ట్ర రాజధానిలో మెడ్రిస్తున్న ప్రదర్శన జరిపే తేదీని నిర్ణయించే అధికారాన్ని పి. సి. సి. అధ్యక్షులు శ్రీ కేదారాం కేసరికి ఇవ్వడమైంది.

రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి

విద్యార్థుల వ్యాయామాన్ని కోర్కెలను అమలుచేయడం వారిలో జర్మనీలను ప్రాయంగా ఉండవలసిందిగా అందరు ముందు జరిగిన పి. సి. సి. కార్యవర్గ సమావేశం రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. నెలరోజుల, కళాశాల ఉపాధ్యాయులు డిమాండ్లను పరిశీలించవలసిందిగా కూడా ఈ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

ఇది యిలా వుండగా రాష్ట్ర గవర్నరు భవనం వద్ద చేయాలని కోరుతూ రాష్ట్ర మంతటా ప్రదర్శనలు, ధర్నాలు, రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నట్లు యు. యస్. ఐ. ప్రకటించింది.

గవర్నర్ విజ్ఞప్తి

అసిలికి వ్యతిరేకంగా కాలు జరుపుతున్న యద్దంలో పూర్తి సహకారాన్ని అందజేయవలసిందిగా డాక్టర్లకు, లాయర్లకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు బిహార్ ముఖ్యమంత్రి శ్రీ జగన్నాథ్ నేడు తిరిగి విజ్ఞప్తి చేశారు.

ఆకాశవాణి పాట్నా కేంద్రంనుండి ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ప్రజాజీవితంలో అసిలిని నిర్మూలించేందుకు విద్యార్థులు తీసుకున్న దారక హర్షణీయమైనదని. కేవలం ప్రదర్శనలు జరపడం ద్వారా యీ సమస్య నయంకాదు అని ఆయనన్నారు.

అసిలికి సంబంధించి నిర్దిష్ట సూచనలను తన దృష్టికి తీసుకవస్తే తగిన చర్యలు తీసుకోగలనని ఆయన చెప్పారు.

లక్నో యూనివర్శిటీ పునః ప్రారంభం

మే 4 వ తేదీనుంచి

లక్నో, ఏప్రిల్ 27

మే 4 వ తేదీనుంచి లక్నో యూనివర్శిటీని దశలవారీగా పునఃప్రారంభించాలని యూనివర్శిటీ అధికారులు నేడు నిర్ణయం తీసుకున్నారు.

యూనివర్శిటీని పునఃప్రారంభించేందుకు మెజారిటీ విద్యార్థులు అనుకూలతను వ్యక్తం చేస్తున్న దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఒక ప్రకటిస్తారు. తరగతులు జరగకపోతే నిరాహారదీక్ష, ధర్నాలకు పూనుకోగలమని వక్షం చేశాడు.

సాయం కళాశాల నుండి ఉదయం కళాశాలకు తనను మార్చుచేయడం ఇష్టంలేని శ్రీ సత్యనారాయణ ఇష్టపడి, ముగ్గురు విద్యార్థులకో ప్రిన్సిపల్ పిలైన చర్యకు వ్యతిరేకంగా మెమొరాండం ఇస్తుందారు. మెమొరాండంలోని అంశాలతో పూర్తిగా విభేదిస్తున్నాం" అని వారు తెలిపారు.

భారత్‌కు సిక్కిం కాంగ్రెస్ కృతజ్ఞత

గాంగ్‌టక్, ఏప్రిల్ 28

సిక్కిం కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన తర్వాత ప్రజాస్వామ్యం ఇండియా పరిపాలనపట్ల కృతజ్ఞతలు తెలిపారు.

ఆంతకు ముందు, ఇటీవల గెలిచిన సిక్కిం ఎమ్మెల్యే, రోడ్డాటిన్న దారక ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ పార్టీ ఏకగ్రీవ తీర్మానం చేసింది.

భాజీ లెంగ్‌పోర్జీ ఇంగ్రస్సనాయకత్వాన వచ్చిన సిక్కిం కాంగ్రెస్ ప్రతినిధి వర్గం ఇండియాలో భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకుంది. గత ఎన్నికలలో పార్టీ సాధించిన విజయాలను వివరించింది. సిక్కిం రాజకీయ పార్టీల మధ్య జరిగిన త్రిపక్ష ఒప్పందం అమలుకు చర్యలు తీసుకోవాలని కోరింది.

దాన్ని సంతోషంతో స్వీకరిస్తామని ప్రధాని తెలిపారు. సిక్కిం కాంగ్రెస్ అభ్యర్థులందరూ అఖండ మెజారిటీతో గెలుపొందినందుకు అభినందించింది. సిక్కిం ప్రజలు ఈ ఎన్నికలలో ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి ఒక మచ్చుతునక అని ప్రధాని పేర్కొన్నారు.

మూడెంట్ ముసుగులో పెంటగన్ హంటర్!

కలకత్తా, ఏప్రిల్ 28

ఢిల్లీకి చెందిన అమెరికా విద్యార్థి ఇక్కడి అనుమానాస్పద స్థితిలో తిరుగుతున్నాడు. ఇక్కడి రాజకీయ వర్గాల్లో ఇది ఆందోళన కలిగించింది.

ఈ యాంకీ సుకుమారి పేరు థియోడర్. టి. హంట్. ఢిల్లీలో అమెరికా రాయబార కార్యాలయానికి ప్రతినిధిగా ఉంటాడు. అయితే అతడొక విద్యార్థి అనీ, "సైనికాధికారుల అగ్నేయాసియా విదేశప్రాంతం" అనే అంశంపై అధ్యయనం చేస్తున్నాడనీ రాయబారకార్యాలయం ప్రచారం చేసుకుంది.

నిజానికి హంట్, సెప్టెంబర్ నేదా లెవెసెంబర్ కన్నుర్ స్థాయిగల సైనిక స్థిరాంది సమ్మతిని అభిజ్ఞ వర్గాలు గట్టిగా చెప్తున్నాయి.

అమెరికా రక్షణశాఖ పెంటగన్ విచ్ఛిన్నకర పథకాల్లో ఈ సమిషి పని చేస్తుంటవచ్చునని వీరూహిస్తున్నారు.

దేశమన్నదే మన దేశంలోని కొన్ని కీలకమైన తూర్పుప్రాంత రాష్ట్రాల్లో హంట్ పర్యటనను అమెరికా రాయబార కార్యాలయం మిరిడరీ అటాచ్ ఏర్పాటు చేశారు. పశ్చిమ బెంగాల్, బీహార్, ఒరిస్సా, యింకా తూర్పు ప్రాంతంలోని ఉద్రిక్తత వుండే కొన్ని కేంద్రాల్లో హంట్ పర్యటించాడు. చాలారకాల మనుషుల్ని కలుసుకున్నాడు. వాళ్ళలో అధికారవర్గానికి సంబంధించిన వాళ్ళుకూడా ఉన్నారు!

ఎప్రిల్ 3 న ఈ పెంటగన్ ఏజెంట్ కలకత్తా వచ్చాడు. అమెరికా కాన్సులేట్‌కు చెందిన రాజకీయాధికారి పీటర్ బర్గ్ కొండు ముంబయిలో ఒక జనాంతిక సమావేశం ఏర్పాటుచేశాడు. హాజరైన పెద్దల్లో కలకత్తా రాజకీయ, విద్యా సాంస్కృతికరంగాలకు చెందిన వాళ్ళుకొందరు రాష్ట్రప్రముఖులు కూడా ఉన్నారు! 13 వ తేదీన హంట్ ఢిల్లీవస్తుంది లేకుండా నిరిగిపోయి వెళ్ళాడు. అక్కడినుండి తన కేంద్ర కార్యాలయం దిల్లీకి చేరుకున్నాడు.

అంటే అనుమానాస్పదమైన మనిషి ఇంటర్ కీలక ప్రాంతాల్లో తరగడానికి ప్రభుత్వం ఎలా అనుమతించింది అని ఇక్కడి రాజకీయ వర్గాలు విస్తుపోతున్నాయి. పైగా ప్రభుత్వానికి విషయం ముందే తెలిసివుండే అతనిపై చర్యలేం తీసుకుంటున్నారు

(సి. ఎస్. ఎస్.)

ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రానికి రు. 1 లక్ష లాభం

కృష్ణాజిల్లా కలెక్టరు వెల్లడి

విజయవాడ, ఏప్రిల్ 21

చిన్నారావుపాలెంలోని ప్రభుత్వ వ్యవసాయ క్షేత్ర పరకాని కిరు. 1లక్షపైగా ఆదాయం వచ్చినట్లు కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ నేడిక్కడ వెల్లడించారు.

కృష్ణా జిల్లా షెడ్యూలు కులాల సంక్షేమ అసోసియేషన్ భవన నిర్మాణానికి నేడు శంకుస్థాపన జరిగిన సందర్భంగా ఏర్పాటు కాబడిన సభకు ఆయన అధ్యక్షత వహించారు.

చిన్నారావుపాలెం వ్యవసాయ క్షేత్రంలో పనిచేసే హరిజన కార్మికులకు ఒక్కొక్క కుటుంబానికి రు. 500 నగదును యివ్వనున్నట్లు తెలిపారు.

వ్యవసాయ కార్మికులకు లాభం జరుగుతున్నందున వారికిస్థిరం కూలిచేసేందుకై భూస్వాములు త్రాగునీరు మొదలైన అన్ని వాటికు హరిజనులను గుర్తించి వారిలో నీరికలు తెచ్చారన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగావారిచేతనిపిటిషన్‌లు పెట్టిందారన్నారు.

హరిజనులైతే పనిచేసే సంక్షేమ సంఘాలు వారికోసి వెళ్ళి పనిచేస్తే యీ దుర్వ్యవస్థకు పరిణామాలు ఏర్పడేవి కావని, తాను సంవత్సరం క్రితంనుండియే కృష్ణాజిల్లా సంక్షేమ సంఘాలు ఎలాంటి పని చేయలేదని అన్నారు. కేవలం ఆర్థిక సాయం వల్ల లాభంలేదని, పాంపకంగా కృషి వల్లనే అని అన్నారు.

భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కేంద్ర డిప్యూటీమంత్రి శ్రీ జి. వెంకటస్వామి ప్రసంగిస్తూ స్వాతంత్ర్యంవచ్చి 26 సంవత్సరాలు గడిచినా హరిజనులలో దారిద్ర్యం పోలేదన్నారు. భూసంస్కరణలు అమలు జరగకుండా సంవత్సరాలు గడ్డాలు హరిజనులనే హరిజనులను వ్యతిరేకంగా ఉపయోగించి గలరన్నారు. హరిజనసంక్షేమ సంఘాలు మిగులధనాన్ని లెక్కలుచెప్పకుండా తమిష్టం చేయాలని సలహా యిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ హరిజన సంక్షేమ సంఘ అధ్యక్షులు శ్రీ యస్. లక్ష్మీనారాయణ రెడ్డి వ్యాఖ్యాన ఎరిపారు.

1160 క్వింటాళ్ళ ధాన్యం స్వాధీనం

హైదరాబాద్, ఏప్రిల్ 26

దాదాపు లక్షన్నర రూపాయల విలువ చేసే 1160 క్వింటాళ్ళ ఆహార ధాన్యాలను నెల్లూరులోని పాపుమండి నిల్వ విభాగం స్వాధీనం చేసుకున్నది.

ఈ సందర్భంగా ఆహార పదార్థాల నిల్వలపై తనిఖీ జరుపుతుంటే పేరుపై పాపు భాగస్వాములు ముగ్గురిని అరెస్టు చేశారు. ఈ సంఘటన సోమవారం జరిగింది.

అమెరికాను అధిగమిస్తున్న సోవియట్ యూనియన్

మాస్కో, ఏప్రిల్ 28

ముడి ఇనుము, దుక్క ఇనుము, రసాయనిక ఎరువులు, సిమెంటు, ట్రాక్టర్లు, లీథర్ ఇంజన్లు, బొగ్గు, కోకింగ్ బొగ్గు ఉత్పత్తుల్లో ప్రపంచంలో సోవియట్ యూనియన్ అగ్రస్థానం వహిస్తోంది.

మానవ, జంతువులు, రసాయనాలు, యంత్రాల ఉత్పత్తిలో సోవియట్ ప్రపంచంలో రెండవ స్థానంలో ఉంది. ఈ నెల 15 న మాస్కోలో వెలువడిన "1973 సోవియట్ యూనియన్, "యదార్థాలు : అంకెలు" అన్న పుస్తకం ఈ విషయం తెలిపింది.

అమెరికా-సోవియట్ ఆర్థిక వ్యవస్థలమధ్య తేడాను ఈ హాండ్ బుక్ ఇలా తెలిపింది,

1950 లో మొత్తం సోవియట్ ఉత్పత్తి అమెరికా ఉత్పత్తికంటె 30 శాతం తక్కువగానే ఉంది. కాని 1973 లో ఈ నిష్పత్తి ఎంతో మారిపోయింది. మొత్తం సోవియట్ ఉత్పత్తి, అమెరికా ఉత్పత్తిలో 75 శాతం ఉంది.

1971-73 లో సోవియట్ వ్యవసాయోత్పత్తి అమెరికా వార్షిక సగటుఉత్పత్తిలో 85 శాతం ఉంది. వత్తికి సంబంధించి 91 శాతం, ధాన్యంలో 81 శాతం ఉన్నాయి.

1951-73 మధ్య సోవియట్ వ్యవసాయోత్పత్తి వృద్ధి 4 శాతం ఉండగా అమెరికా అభివృద్ధి 2.1 శాతం మాత్రం ఉంది.

1951-73 లోనే సోవియట్ పారిశ్రామిక ప్రగతి రేటు 9.7 శాతం ఉండగా అమెరికా పారిశ్రామిక ప్రగతి 4.6 శాతమే ఉంది

1973 నాటికి సోవియట్ సంవత్సర ప్రణాళికలో మూడేళ్ళ మాత్రమే పూర్తయ్యాయి. ఐదేళ్ళ ప్రణాళిక పారిశ్రామిక ఉత్పత్తి లక్ష్యం 5.8 శాతం కాగా మూడేళ్ళలోనే 7.4 శాతం అభివృద్ధి సాధించగలిగింది.

1973 లో సోవియట్ మున్నెన్నడూ లేకంతగా 22.25 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు, 70 లక్షల 66 వేల టన్నుల వత్తిని సంపాదించింది.(సి.ఎస్.ఎస్.)

జర్నలిస్టుల, నాన్ జర్నలిస్టుల వేతన సంఘం ఏర్పాటుకు కృషి

సమాచారశాఖామంత్రి ప్రకటన

అహమ్మదాబాద్, ఏప్రిల్ 27

జర్నలిస్టుల, నాన్ జర్నలిస్టు ఉద్యోగుల వేతన సంఘంలో ఎవరెవరు వుండాలనే అంశంపై కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె.వి. రఘుమాదరెడ్డి అన్నదే పని ప్రారంభించారని సమాచార శాఖ మంత్రి శ్రీ బి. కె. గుజ్రాల్ నేడిక్కడ చెప్పారు.

దేశంలోవున్న ప్రజాస్వామిక నిర్మాణం అభివృద్ధి కొనసాగించుకు వత్రికలు వహించే పాత్ర పరిధిలో, వేతనసంఘం నియామకం విషయంలోను, వత్రికా స్వాతంత్ర్యం వగైరా మాటలకు అర్థం వుందనని గుజరాల్ జర్నలిస్టుల యూనియన్ ఏర్పాటుచేసిన "మీట్ ది ప్రెస్" అనే కార్యక్రమంలో గుజ్రాల్ ప్రసంగిస్తూ అన్నారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో హింసాత్మకమైన వత్రికలు, ప్రజాస్వామికసంస్థలు, ప్రభుత్వ అస్తులు ధ్వంసంచెయ్యబడుతుంటే వత్రికల పాత్ర ఉత్సాహకరంగాలేదనీ, అవి తమ విధానాలు మార్చుకోవలసిన అవసరత కలదనీ అన్నారు.

గుప్త పెట్టుబడిదారీ సంస్థలనుండి వార్తా వత్రికల పరిణామను విడగొట్టవలసిందిగా సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు మేరకు ప్రభుత్వం ఒక కొత్త బిల్లు మూసూదు తయారుచేస్తోందని గుజ్రాల్ చెప్పారు. ఒక రోజు నిర్మాణకు ఆయన యిక్కడకు వచ్చారు.

ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే విస్తృతప్రాతిపదికపైన సెన్సారు చేయడానికి అవకాశం యిచ్చే మరొకబిల్లు కూడా ప్రవేశపెట్టబడుతుందని చెప్పారు.

న్యూస్ పేపర్ పరిశ్రమలో ఏకపక్షమైన రీతిలోనిమిలుకూ ప్రభుత్వం వ్యతిరేకమనీ, రాజకోటకు చెందిన ఒక వత్రికమండి కర్మనిర్మిస్తుందనీ, నాన్‌జర్నలిస్టు లకు చెందిన ఒక వర్గాన్ని రద్దుచేసిన విషయంపై ప్రభుత్వం పరిశీలన జరుపుతుందని గుజరాల్ పాత్రికేయులకు హామీ యిచ్చారు.

ఎడిటర్ ప్రభుత్వ కాలంనాటి పాత చంద్రదాయాన, న్యూస్ పేపర్ కొరతవున్నప్పటికీ వార్తల ప్రచురణలో వత్రికలు అనుసరిస్తున్నదేమ ఆయన వివరాలు వ్యక్తంచేసి, కొత్త పత్రికని చేర్చబడనందుగా విజ్ఞప్తి చేశారు.

సిమెంటు పంపిణీలో లోపాలు తొలగింపు

అంచనాల కమిటీ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

సిమెంటు పంపిణీ విధానంలో ప్రస్తుతం గల లోపాలను తొలగించాలని లోక్‌సభ అంచనాల కమిటీ ప్రభుత్వాన్ని కోరింది.

సిమెంటు వాస్తవ వినియోగదారులకు అందే విధంగా అర్థిస్తేపైన పథకాలు రూపొందించాలని కోరింది.

అభ్యర్థనపత్రం వస్తువులకు క్రింద ప్రస్తుతం సిమెంటు పంపిణీ కొనసాగుతున్న పట్టికి అందులో గల లోపాలవల్ల దేశంలోని అనేకప్రాంతాలలో సిమెంట్ విపరీతంగా బ్లాక్‌మార్కెట్ చేయబడుతున్నదని పేర్కొన్నది.

ప్రభుత్వ కోటామండి సిమెంట్ బ్లాక్ మార్కెట్‌కు తరలింపబడుతుందటంవల్ల ఆందోళన వెల్లడించింది

ప్రభుత్వశాఖలలో సిమెంటు వినియోగంపై అర్థిస్తేపైన నియామావళిని తెలిపింది అక్రమ పద్ధతులను పాల్పడే అధికారులపై తీవ్ర చర్యలు తీసుకోవాలని తెలిపింది.

సిమెంటు కంట్రోలు ఉత్తర్వులో లోపాలు ఇన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ దృష్టికి రాకపోవటంవల్ల ఆశ్చర్యాన్ని వ్యక్తంచేసింది. ఈ లోపాలను తొలగించడానికి ప్రభుత్వం ఎలాంటి తర్జన తీసుకోనందుకు విచారం వెల్లడించింది.

ఆహార ధాన్యాల వర్తక సమాఖ్య కార్యదర్శి హెచ్చరిక

50 శాతం లేవి చెలింపుపై

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

గోదుమల అమ్మకాల ప్రారంభించడానికి ముందు, ప్రభుత్వానికి 50 శాతం లేవీ చెల్లించాలని ముందుగానే షరతు విధించడంపట్ల అఖిల భారత ఆహార ధాన్యాల వర్తక సంఘం సమ్మెకు గురైనదని విజ్ఞప్తి చేసింది.

ఏ మార్కెట్టులోనైనా లేవీ చెల్లించేసు వ్యాపారస్తులు అగదేయకుండా ప్రత్యేక ఉత్తర్వులు తీసుకోవలసిందిగా నిఖిల సంఘాలు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ భవీమ్ గుప్తా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

లేవీ విధించబడని గోధుమలు ఏ రకపు అమ్మబడుతున్నాయనే సమస్య లేదని కూడా ఆయన తెలిపారు. ప్రభుత్వం, ఫెడరేషన్ మధ్య జరిగిన సంప్రతింపుల్లో గోధుమ తరలింపు, అమ్మకాలు స్థానిక సంఘాల ఆధ్వర్యంలోనే జరగాలని నిర్ణయించడం జరిగిందని కూడా తెలిపారు. అందుచేత అన్ని సంఘాలు బిల్లులను, ఇన్వాయిస్‌లను పరిశీలించి, గోధుమలు హేతుబద్ధమైన లాభంతో, సక్రమ ధరలకు అమ్మేటట్లు చూడడం సంఘం బాధ్యత.

ముందుగానే అమ్మడం, బిడ్డల్లో తక్కువ రాయడం, విపరీతమైన ధరలు వసూలు చెయ్యడంవంటి తప్పుడు పనులతో కూడిన లావాదేవీలతో దిగజారిన ఆయన వ్యాపార స్తులను సంహరించాడు.

విషాహారం తిని ఇద్దరు విద్యార్థుల మృతి

మదురై, ఏప్రిల్ 27

విషవదార్థాలు కలిసినట్లు అనుమానించబడుతున్న ఆహారం తిని ఇద్దరు విద్యార్థులు మృతిచెందారు. 200 మందికి పైగా విద్యార్థినీ,విద్యార్థులను ఆస్పత్రిలోచేర్చారు.

ఇక్కడికి 70 కిలోమీటర్ల దూరంలోగల పెట్టియా పెట్టి గ్రామంలో ఒక పాఠశాలలో మూడు రోజుల క్రితం యీ దుర్ఘటన జరిగింది. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తిన్నతరువాత విద్యార్థులు తలనొప్పి, వాంతులు మొదలైనవి తగ్గుతున్నట్లు అనుభవించడంగా అస్వస్థతకి తలిచారు. మధ్యాహ్నం భోజనంక్రింద ఉప్మా పెట్టారు. దానిలో విషవదార్థాలు కలిసినట్లు అనుమానించబడుతున్నది.

విద్యార్థినీ, విద్యార్థులంతా 10 సంవత్సరాల లోపువారేనని జిల్లా ప్రధాన కార్యాలయానికి అందిన వార్తలద్వారా తెలుస్తున్నది. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

విద్యార్థులపై బాష్పవాయువు

నాగపూర్ లో

నాగపూర్‌లో, ఏప్రిల్ 27

ఒక పి. యస్. సి. సైన్సియర్ విద్యార్థి హత్య చేయబడడంతో రెచ్చిపోయిన స్థానిక వ్యవసాయ కళాశాల విద్యార్థులు దహన కాండకు పాల్పడ్డారన్న అభియోగంపై వారిని చెదరగొట్టేందుకు నేటిరాత్రి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

స్థానిక రామ్‌దాస్ పేట ప్రాంతంలో ఒక విద్యార్థిని కొంతమంది గుర్తుతెలియని దుండగులు హత్య చేశారు.

కోపోద్రేకులైన విద్యార్థులు ఆ నేరస్థులకు, అగ్నిబాధితులకు వెంటనే ఒక మోటారు వాహనానికి నిప్పంటించారని పోలీసులు చెప్పారు.

ఉపగ్రహ ప్రయోగం

మాస్కో, ఏప్రిల్ 26

వాతావరణసమాచారాన్ని సేకరించేందుకు సోవియట్ యూనియన్ మొన్నఉపగ్రహాన్ని ప్రయోగించిందని టాస్ తెలిపింది.

మే 3 న ఖమ్మంలో హర్తాళ్, ప్రదర్శన, బహిరంగసభ

ఖమ్మం, ఏప్రిల్ 28

ప్రతిపక్ష ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 3 న దేశవ్యాపిత ఆందోళనలో భాగంగా ఖమ్మం జిల్లాలోని నిరసన సన్నాహాలలో హర్తాళ్, ప్రదర్శనలు, బహిరంగ సభలు ఇమ్మడిగా జరిపేందుకు ఖమ్మంజిల్లా కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు (మార్క్సిస్టు) పార్టీ జిల్లా కమిటీ నాయకులు సంయుక్త సమావేశం కార్యక్రమం తీసుకున్నది.

వివిధ కాలూరా కేంద్రాలలో పాటు ఖమ్మంలో హర్తాళ్, ప్రదర్శన, బహిరంగ సభ సంయుక్తంగా నిర్వహించాలని నిర్ణయించారు.

ఈ సమావేశం యీ నెల 27 వ తేదీన ఖమ్మం వర్తక సంఘ భవనంలో జరిగింది. ఈ సమావేశంలో మార్క్సిస్టు పార్టీ తరపున శ్రీయుతులు చిర్రావూరి లక్ష్మీనర్సయ్య, మందికంటి రాంకిషన్‌రావు, బోడెపూడి వెంకటేశ్వరరావు, రాళ్ళ సత్యనారాయణ, పిల్లుట్ల వెంకన్న, బోడెపూడి వెంకటనారాయణ, ఎలూరి రంగారావు కమ్యూనిస్టు పార్టీ తరపున శ్రీయుతులు పి. నాగేశ్వరరావు, మహ్మద్ రజబ్‌అలీ, దొండపాటి వెంకయ్య, పి. సూర్యనారాయణ, ఎం. సంగయ్య, టి. వి. రాదరి, పిడ్డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సంయుక్త ప్రకటన

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి, కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ కమిటీ, తదితర ప్రజాతంత్ర భావన పక్షాలు యిచ్చిన పిలుపు మేరకు మే 3 న ఖమ్మంజిల్లా ఖమ్మం, మధిర, ఇల్లెందు, కొత్తగూడెం, భద్రాచలం పట్టణాలలో జరుగు హర్తాళ్, ప్రదర్శన, బహిరంగ సభలను జయప్రదం చేయవలసిందిగా ప్రజలను, ప్రజాతంత్రవాదులను, యువజన, విద్యార్థులను, ఉద్యోగ యూనియన్లను, ప్రజా సంఘాలను జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. నాగేశ్వరరావు, జిల్లా కమ్యూనిస్టు (మార్క్సిస్టు) కమిటి కార్యదర్శి శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్య ఒక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఆదిలాబాద్ జిల్లాకలెక్టరుకు మెమొరాండం

ఆదిలాబాద్ పట్టణ